ఇన్‌చార్జి ఎంపీపీ మిస్సింగ్..!

కదిరి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): గాండ్లపెంట ఇన్‌చార్జి ఎంపీపీ గంగోజమ్మ నాలుగు రోజులుగా కనిపించడం లేదని ఆమె కూతురు రామాంజనమ్మ రూరల్ సీఐ నాగేంద్రకు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ నెల 27న గాండ్లపెంట ఎంపీపీ ఎన్నిక ఉందని, వైసీపీకి నాయకులు మగ్బుల్‌బాషా, అత్తార్ చాంద్‌బాషా, పరికి షామీర్, పరికి సాదిక్, శ్రీకాంత్‌రెడ్డిపై అనుమానం ఉందని ఆమె ఫిర్యాదు చేశారని సీఐ తెలిపారు. ఆమె ఆచూకీని కనుగొనేందుకు మూడు బృందాలను ఏర్పాటు చేశామని సీఐ తెలిపారు.

విశ్వసనీయతకు మారుపేరు ఆంధ్రజ్యోతి



అనంతపురంలోని ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో మంగళవారం జరిగిన 'ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్' లక్కీడ్రా కార్యక్రమంలో ప్రథమ బహుమతి కూపన్ తీస్తున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, చిత్రంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, అనంతరాముడు తదితరులు

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత
పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి
అట్టహాసంగా ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్ లక్కీడ్రా
ఉమ్మడి జిల్లా, కర్ణాటకలో 128 మంది విజేతల ఎంపిక

అనంతపురం, మార్చి 25(ఆంధ్రజ్యోతి): విశ్వసనీయతకు మారుపేరు ఆంధ్రజ్యోతి దినపత్రిక అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి అన్నారు. 'మా అక్షరం... మీ ఆయుధం' నినాదంతో రెండు దశాబ్దాల క్రితం పునఃప్రారంభమైన ఆంధ్రజ్యోతి.. ప్రజా సమస్యల పరిష్కార గొంతుకగా మారిందని అన్నారు. ఆంధ్రజ్యోతి అనంతపురం యూనిట్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన 'ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్' లక్కీ డ్రా కార్యక్రమంలో అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కాలేజీ చైర్మన్ అనంతరాముడుతో కలిసి ముఖ్య అతిథులుగా వారు పాల్గొన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా, కర్ణాటక నుంచి వచ్చిన 12,500కు పైగా కూపన్ల నుంచి వారు విజేతలను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, 125 కన్సొలేషన్ బహుమతుల విజేతలను ప్రకటించారు. మొదటి బహుమతి కూపన్‌ను పరిటాల సునీత, రెండో బహుమతి కూపన్‌ను పల్లె సింధూరా రెడ్డి, మూడో బహుమతి కూపన్‌ను అనంతరాముడు తీశారు. విజేతలకు వారు స్వయంగా ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. పునఃప్రారంభం నుంచి పాఠకులకు సంచలన వార్తలే కాకుండా సామాజిక అంశాలను చేరవేయడంలో ఆంధ్రజ్యోతి ముందుందని

(తరువాయి 7లో)

ప్రథమ బహుమతి (బైక్): టి. స్వప్న, కదిరి
ద్వితీయ బహుమతి(ఫ్రిడ్జ్): పి. మహబూబ్ పీరా, కణేకల్లు
తృతీయ బహుమతి(టీవీ): ఆర్. మహాలక్ష్మి, ధర్మవరం



ద్వితీయ బహుమతి కూపన్ తీస్తున్న సింధూరారెడ్డి



తృతీయ బహుమతి కూపన్ తీస్తున్న అనంతరాముడు

సంక్షేమ ఫలాలు ప్రజలకు అందాలి

సీఎం చంద్రబాబు.. నేడు జిల్లా సమగ్రాభివృద్ధిపై కలెక్టర్ ప్రజెంటేషన్





సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు.. పాల్గొన్న కలెక్టర్ టీఎస్ చేతన్, ఎస్పీ రత్న

పుట్టపర్తి/రూరల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): 'సంక్షేమ ఫలాలు సక్రమంగా ప్రజలకు అందించాలి. ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమం చివరి స్థాయి దాకా చేరాలి. ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలు దానం చేసినట్లు కాకుండా గౌరవభావంతో ఇవ్వాలి. ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించి, ఈప్రభుత్వం తమ కోసమే పనిచేస్తోందన్న నమ్మకం ప్రజల్లో కలిగించాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లా కలెక్టర్లకు సూచించారు. అమరావతిలో 3వ రాష్ట్ర స్థాయి జిల్లా కలెక్టర్ల సదస్సు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పాల్గొన్నారు. సమావేశంలో తొలి రోజే వాట్సాప్ గవర్నెనెన్స్, ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక, ప్రజల పట్ల సానుకూల దృక్పథం, ప్రజా పాలన, భూముల రీసర్వే సమస్యలు సంక్షేమ పథకాలపై పీ4 నమూనా ప్రణాళిక, శాంతి భద్రతలపై సమీక్ష చేపట్టారు. జిల్లాలో ఆర్థికాభివృద్ధి సంక్షేమం, 2025-26 వార్షిక కార్యచరణ ప్రణాళికతోపాటు, ఇతర కీలక అంశాలపై జిల్లా కలెక్టర్ బుధవారం ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.

టెక్నాలజీతో నేరస్థుల గుర్తింపు

నేరస్థులను గుర్తించే విషయంలో శాస్త్రసాంకేతికతను ఎక్కువగా ఉపయోగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, ఎస్పీ రత్నకు సూచించారు. అమరావతిలో మంగళవారం జరిగిన కలెక్టర్ల సమావేశంలో జిల్లాలోని శాంతిభద్రతలపై కలెక్టరు, ఎస్పీలతో ముఖ్యమంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మాట్లాడుతూ నేరస్తులను గుర్తించే విషయంలో శాస్త్రసాంకేతికతను ఎక్కువగా ఉపయోగించాలన్నారు. నేరస్తులు తెలివిగా నేరాన్ని పక్కవారిపై నెట్టేస్తారన్నారు. ఇందుకు వివేకా హత్య పెద్దకేస్ స్టడీగా తీసుకోవచ్చన్నారు. ఫోరెన్సిక్ సాక్ష్యాల సేకరణ విషయంలో ఎస్‌ఓపీ ద్వారా పక్కాగా వ్యవహరించాలన్నారు. నేరస్థుల గుర్తింపు, వారికి శిక్షపడేలా చేయడంలో క్లూస్‌టీం కీలక పాత్ర పోషించాలన్నారు. నేరం జరిగిన ప్రాంతాన్ని ముందుగా ప్రొటెక్ట్ చేసి సాక్ష్యాలు చెదిరిపోకుండా చూడాలన్నారు. ఇందుకు సంబంధించి పోలీసుశాఖ అవసరమైన డాగ్స్‌ను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు.

ఉద్యోగాలకు 182 మంది ఎంపిక



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

కదిరిఅర్బన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక బ్లూమూన్ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలంప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మేగా జాబ్‌మేళాలో 182 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. దీనికి జిల్లాలోని 385 మంది నిరుద్యోగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. విద్యాశాఖమంత్రి నారా లోకేష్ చొరవతో రాష్ట్ర ప్రభుత్వం భారీగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వీవీఎస్ శర్మ, బ్లూమూన్ విద్యాసంస్థల చైర్మన్ శివశంకర్, స్కిల్ డెవలంప్‌మెంట్ అధికారి హరిక్రిష్ణా, పలు కంపెనీల ప్రతినిధులు, ప్రిన్సిపల్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

కోలుకో నేస్తమా..!



ఆంజనేయస్వామి, పెద్దమ్మ దేవాలయాలలో టెంకాయలు కొడుతున్న దృశ్యం

ముదిగుబ్బ పాతూరుకు చెందిన కరణం దిలీప్ రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. త్వరగా కోలుకుని క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ అతని స్నేహితులు, శ్రేయోభిలాషులు అభయాంజనేయస్వామి పెద్దమ్మతల్లి ఆలయాలలో మంగళవారం పూజలు నిర్వహించారు. అతని పుట్టిన రోజు కావడంతో నూటొక్క కొబ్బరికాయలు కొట్టారు. వాటర్ ట్యాంకర్ నిర్వహించే దిలీప్.. అందరితో స్నేహంగా ఉంటాడని స్థానికులు అంటున్నారు.

-ఆంధ్రజ్యోతి, ముదిగుబ్బ

సీఐ, ఎస్ఐపై కేసు



పోలీస్‌స్టేషన్‌లో రియల్ ఎస్టేట్ వ్యవహారాలు (ఫైల్)

- అనంత ఎస్సీ, ఎస్టీ కోర్టు ఆదేశం
- పోలీస్ స్టేషన్‌లో సివిల్ పంచాయితీల ఎఫెక్ట్
- పోలీసు వర్గాల్లో కలకలం

పెనుకొండ టౌన్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): వైసీపీ పాలనలో పోలీస్ స్టేషన్‌లో సివిల్ పంచాయితీలు చేసిన సీఐ, ఎస్ఐలపై కేసు నమోదు చేయాలని అనంతపురం ఎస్సీ, ఎస్టీ కోర్టు ఆదేశించడం పోలీసు వర్గాల్లో కలకలం రేపింది. పెనుకొండలో 2019లో అప్పటి మంత్రి చెప్పిన విధంగా పోలీసులు సివిల్ పంచాయితీలు చేశారన్న విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో రమేష్ నాయక్ అనే రియల్ వ్యాపారిని పలుమార్లు స్టేషన్‌కు పిలిపించి పంచాయితీలు చేశారు. స్టేషన్‌లో బంధించి బలవంతపు పంచాయితీ చేసి, ఇంట్లో జొరబడి దాడిచేశారు. బినామీ పేర్లతో 15సెంట్ల భూమిని రాయించుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే రమేష్ నాయక్ 2019లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాడు. పోలీసులు కేసు నమోదు చేయడంలో ఆలస్యం చేస్తుండటంతో అనంతపురంలోని ఎస్సీ, ఎస్టీ కోర్టును ఆశ్రయించాడు. సాక్షాధారాలన్నీ సక్రమంగా ఉండటంతో ఆరేళ్ల విచారణ అనంతరం అప్పటి సీఐ శ్రీహరి, ఎస్ఐ హారున్‌బాషాలపై కేసు నమోదు చేయాలని పెనుకొండ పోలీసులను సోమవారం కోర్టు ఆదేశించింది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు కోర్టుకు సమర్పించాలని డివిజన్ పోలీసులను ఆదేశించింది. దీంతో సీఐ, ఎస్ఐపై సోమవారం కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. కాగా అధికార పార్టీ నాయకుల మెప్పుకోసం వారు చెప్పిన విధంగా చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో సీఐ, ఎస్ఐ ఇరుక్కోవడం పోలీసు వర్గాల్లో కలకలం రేపింది.

రియల్‌ఎస్టేట్ కార్యాలయంగా స్టేషన్

వైసీపీ పాలనలో భూ లావాదేవీల పంచాయితీ విషయంగా పెనుకొండ పోలీస్ స్టేషన్‌ను రియల్‌ఎస్టేట్ కార్యాలయంగా మార్చేశారు. స్టేషన్‌లోనే ఎస్ఐ హారున్‌బాషా టేబుల్‌పైనే నగదుపెట్టి ఇది నీకు, ఇది నాకు అనేలా పంచాయితీ చేశారు. ఈ ఆధారాలన్నీ బాధితుడు కోర్టుకు అందజేసినట్లు సమాచారం.



ఈ భూమి వ్యవహారంలోనే సీఐ, ఎస్ఐలు ఇరుక్కుంది



స్టేషన్‌లోనే సివిల్ పంచాయితీ చేస్తున్న దృశ్యం (ఫైల్)

2.95 ఎకరాలు భూ వివాదం

పెనుకొండ పట్టణంలోని మడకశిరకు వెళ్లే రహదారిలో 2.95ఎకరాల భూమిని పలువురు రియల్ వ్యాపారులు కలిసి కొన్నారు. ఈ భూమిని ప్లాట్‌లుగా విభజించి విక్రయించారు. నగదు పంచుకునే సమయంలో మనస్పర్థలు ఏర్పడ్డాయి. ఈ పంచాయితీ వైసీపీ నాయకుల వద్దకు వెళ్లింది. స్టేషన్‌కు చేరి సివిల్ పంచాయితీగా మారింది. ఈ విషయంలో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించి తనకు అన్యాయం చేశాడని బాధితుడు రమేష్‌నాయక్ 2019లో కోర్టును ఆశ్రయించాడు. జరిగిన సంఘటనలు వీడియో, ఆడియో, తదితర ఆధారాలతో ఫిర్యాదు చేశాడు. ఆరు సంవత్సరాల తరువాత కోర్టు పూర్తి ఆధారాలను పరిశీలించి సీఐ, ఎస్ఐలపై కేసు నమోదుచేసి డీఎస్పీ స్థాయి అధికారిని తిరిగి విచారణ చేసి సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించింది.

కాపీల జోరు తగ్గేనా..?



పది పరీక్షల్లో ఇన్విజిలేటర్లపై వేటు
మూడు సెంటర్లలో చీఫ్‌లు, డీఓల తొలగింపు

కదిరి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో కాపీల జోరు పెరిగింది. జరుగుతున్న సంఘటనలే ఇందుకు సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. ఉన్నతాధికారులు సోమవారం కదిరిలోని వివిధ సెంటర్లను తనిఖీ చేసి కాపీలకు బాధ్యులైన ఇద్దరు ఇన్విజిలేటర్లపై సస్పెన్షన్ వేటు వేశారు. అలాగే చీఫ్, డీఓలకు కూడా షోకాజ్ నోటీసులు ఇచ్చారు. బాలికల ఉన్నతపాఠశాలలో ఉన్న ఏ, బీ సెంటర్లతోపాటు ఓపెన్ స్కూల్ పది సెంటర్లకు సంబంధించిన ఇన్విజిలేటర్లు, చీఫ్‌లు, డీఓలను మార్చి వేశారు. బుధవారం జరిగే ఫిజిక్స్ పరీక్షకు మూడు సెంటర్లకు సంబంధించి కొత్తవారిని నియమించారు.

ఇష్టారాజ్యంగా..

ఉపాధ్యాయుల సీనియార్టీ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోకుండానే జిల్లా విద్యాశాఖాధికారులు ఇష్టారాజ్యంగా ఇన్విజిలేటర్లను వేసినట్లు సమాచారం. కొంతమంది ప్రైవేటు విద్యాసంస్థల అధినేతలు ఇచ్చిన జాబితాను యథాతథంగా వేసినట్లు తెలుస్తోంది. నల్లమాడలో పనిచేసే ఉపాధ్యాయులను పక్క మండలంలో వేయకుండా నాలుగైదు మండలాల అవతలికి పంపించారు. ఎక్కడో పనిచేస్తున్న మరికొంతమందిని కదిరికి వేశారు. ప్రైవేటు పాఠశాలలతో కొంత మంది ఉపాధ్యాయులు ముందస్తు ఒప్పందం చేసుకుని ఆసంస్థల విద్యార్థుల కోసం పనిచేయడం వల్లే కాపీల జోరు పెరిగిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కదిరి ప్రాంతంలో చీఫ్‌లు, డీఓల కేటాయింపుపై స్థానికంగా ఉన్న ఓ ప్రజాప్రతినిధి జిల్లా ఉన్నతాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.

సీనియార్టీ గోవిందా..

పది పబ్లిక్ పరీక్షల పర్యవేక్షణకు చీఫ్‌లు, డీఓలుగా ప్రధానంగా పాఠశాల హెచ్ఎంలను వేస్తారు. వారు అందుబాటులో లేకపోతే సీనియర్లుగా ఉన్న స్కూల్ అసిస్టెంట్లను నియమిస్తారు. అయితే ఈ ఏడాది సీనియార్టీకి తిలోదకాలు ఇచ్చినట్లుగా తెలుస్తోంది. కదిరి బాలికల సెంటర్‌లో డీఓగా ఉన్న శ్రీధర్‌బాబును అమడగూరు నుంచి నియమించారు. ఆయనకు పక్క మండలంలో తనకల్లు, ఓడీసీ ఉన్నాయి. అక్కడ కాదని, కదిరికి నియమించారు. ఉపాధ్యాయుడు గౌరీశంకర్ ఇటీవలే ప్రమోషన్‌పై స్కూల్ అసిస్టెంట్‌గా ఓడీసీకి వెళ్లారు. ఆయన కన్నా ఎక్కువ మంది సీనియర్లున్నప్పటికి అతడిని కదిరి రూరల్ మండలంలోని కుమ్మరవాండ్లపల్లికి డీఓగా నియమించారు. నల్లమాడ మండలంలోని రెడ్డిపల్లి జడ్పీ పాఠశాల హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న ఎస్. జంషీద్‌ను కదిరి ట్రైబల్ వెల్ఫేర్ బాలుర పాఠశాలకు చీఫ్‌గా వేశారు. రెడ్డిపల్లికి పక్కనే పట్నం సెంటర్‌కు ఆయనను కేటాయించే అవకాశముంది. అదికాదని కదిరికి ఎలా వేశారో అర్థం కావడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులంటున్నారు. ఇలా జరిగిన అవకతవకలుంపై అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. కదిరి సెంటర్లలో ఉన్న కొంత మంది డీఓలు, చీఫ్‌ల స్థానాలను పరిశీలిస్తే సీనియార్టీ గోవిందా అయినట్లు స్పష్టంగా తెలుస్తోంది. అధికారులపై వేటుతోనైనా కాపీల జోరుకు బ్రేక్ పడేనా అన్న చర్చ నడుస్తోంది.

ఆధ్యాత్మిక నగరిలో విస్తరిస్తున్న మట్కా
అడ్డమైన పనులు..!

పుట్టపర్తి కేంద్రంగా విజృంభణ
ఆటంతా సెల్‌ఫోన్‌లోనే...
పట్టించుకోని పోలీస్ యంత్రాంగం
చుట్టుముడుతున్న మద్యం, మాంసాలు

పుట్టపర్తి అర్బన్ పోలీస్‌స్టేషన్



పుట్టపర్తి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ఎందరి జీవితాలనో నాశనం చేసిన మట్కా మహమ్మారి ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిని సైతం తాకింది. సాయిబాబా బతికున్న రోజుల్లో ప్రేమ, అహింస, ఆధ్యాత్మిక చింతనలతో అలరారిన పుట్టపర్తిలో నేడు అనేక అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. ఒకప్పుడు పుట్టపర్తి చుట్టూ 2 కిలోమీటర్ల వరకు మద్యం షాపులు, మాంసాహారాలు ఉండేవి కావు. ప్రస్తుతం అవి పుట్టపర్తి వరకు వచ్చేశాయి. పుట్టపర్తి చుట్టుపక్కల దాదాపు ఐదారు ప్రాంతాలలో సెల్‌ఫోన్ ద్వారా మట్కా నిర్వహణ రోజురోజుకు పెరిగిపోతోంది. ప్రతి రోజు లక్షల్లో మట్కా నిర్వహణ సాగిస్తున్నట్టు సమాచారం.

ఎక్కడెక్కడ కొనసాగుతోందంటే...

పుట్టపర్తి నియోజకవర్గంలోని గ్రామాల్లోనే కాకుండా ప్రధాన కేంద్రంలో మట్కా మూడు చీటీలు... ఆరు బ్రాకెట్లుగా సాగుతోంది. మట్కా నిర్వాహకులు, ఆడేవారు సెల్‌ఫోన్‌లోనే తమ కార్యకలాపాలను నిర్విఘ్నం గా కొనసాగిస్తున్నారు. ప్రధానంగా ఎనుములపల్లి, చిత్రావతిరోడ్డు, సత్యమ్మ గుడి, కర్ణాటక నాగేపల్లి, మామిళ్లకుంటక్రాస్ తదితర ప్రాంతాలను కేంద్రాలుగా చేసుకుని మట్కాను కొనసాగిస్తున్నట్లు సమాచారం. మధ్యాహ్నం 2గంటలు దాటితే మట్కా రాయుళ్లు ఎక్కువ మంది సెల్‌ఫోన్‌కు అంకితమైపోతారు. ఏ నంబరుకు ఎంత మొత్తం వేస్తున్నారో చెబుతూ.. నిర్వాహకుల నుంచి ఓ నంబరును తీసుకుంటా రు. అదృష్టం కొద్దీ ఆ నెంబరుకు మట్కా తగిలితే ఆన్‌లైన్‌లోనే అదే నంబరుకు పేమెంట్ చేసేస్తారు. మూడో కంటికి తెలియకుండా ఫోన్‌ద్వారానే మట్కా ఆడేస్తున్నారు.

నిద్రమత్తులో పోలీసు యంత్రాంగం

పుట్టపర్తి కేంద్రంగా మట్కా వంటి అసాంఘిక కార్యక్రమాలు కొనసాగుతున్న పోలీసు యంత్రాంగం పట్టించుకోలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కొందరు కిందిస్థాయి సిబ్బంది మట్కా నిర్వాహకులతో చేతులు కలిపారనే ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. పుట్టపర్తి శివారు ప్రాంతాలలో ఎవరెవరు మట్కా నిర్వహిస్తున్నారు? ఎవరెవరు ఆడుతున్నారన్న విషయం పోలీసు యంత్రాంగానికి తెలిసిన తెలియనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినవస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే మట్కా జోరుగా సాగుతోందని, దీనిబారిన పడి ఎన్నో కుటుంబాలను ఆర్థికంగా చితికిపోయేలా చేస్తోంది.

మట్కాపై ఉక్కుపాదం



మట్కా బీటర్లు, ఆడేవారిపైన ఉక్కుపాదం మోపుతాం. ఎవరిని ఉపేక్షించే ప్రసక్తేలేదు. ఎవరైనా మట్కా ఆడుతున్నట్టు సమాచారం ఇస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతాం. ఆన్‌లైన్ మట్కాపై మరింత నిఘా పెంచుతాం.

- విజయ్‌కుమార్, డీఎస్పీ, పుట్టపర్తి

నేడు ఇఫ్తార్ విందు

పుట్టపర్తిరూరల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ముస్లిం మైనారిటీ సంక్షేమశాఖ అధ్వర్యంలో జిల్లాస్థాయి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ కార్యాలయం మంగళవారం ప్రకటనలో పేర్కొంది. బుధవారం సాయంత్రం 6 గంటలకు జిల్లాకేంద్రంలోని గణేష్ కూడలిలో గల ముస్లింమైనారిటీ షాదీ మహల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపింది. ముస్లింలు హాజరుకావాలని ప్రకటనలో కోరింది.

పకడ్బందీగా అట్రాసిటీ చట్టం అమలు

జేసీ అభిషేక్‌కుమార్



అధికారులతో మాట్లాడుతున్న జేసీ

పుట్టపర్తిటౌన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు . కార్యక్రమంలో జేసీ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీపై అధికారులు నిర్లక్ష్యం వీడాలన్నారు. ప్రతి మూడు నెలలకొకసారి అట్రాసిటీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహించాలన్నారు. క్షేత్రస్థాయిలో బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మానిటరింగ్ రిలీఫ్ ఫండ్‌కింద ఈ ఏడాది రూ.4.35 కోట్లు మంజూరు చేశారన్నారు. రెవెన్యూ, పోలీస్‌శాఖ సమన్వయంతో క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో డీఎస్పీ విజయ్‌కుమార్, ఆర్డీవో సువర్ణ, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, సాంఘిక సంక్షేమ శాఖ శివరంగ ప్రసాద్ తదితరులున్నారు.

రంజాన్ వేళలు
ఇఫ్తార్ : 6.35 (బుధవారం సాయంత్రం)
సెహరీ : 4.59 (గురువారం ఉదయం)



ఇంటర్వ్యూలో మాట్లాడుతున్న ఏసీ, డీఈఓ

ప్రశ్నాపత్రం బయటకొస్తే.. సిబ్బందిపై వేటే

పదో తరగతి పరీక్షల సందర్భంగా ప్రశ్నాపత్రం బయటకు వస్తే సిబ్బందిపై వేటు తప్పదని జిల్లా విద్యాశాఖాధికారి ప్రసాద్‌బాబు, పరీక్షల విభాగ అసిస్టెంట్ కమిషనర్ (ఏసీ) గోవింద్ నాయక్ తెలిపారు. సస్పెండ్ చేయడంతోపాటు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో పదో తరగతి పరీక్షలు, మూల్యాంకనానికి తీసుకుంటున్న చర్యలపై డీఈఓ, ఏసీతో 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక ఇంటర్వ్యూ..

సీఎస్, డీఓ, ఇన్విజిలేటర్లు ఇంటికే..

డీఈఓ, ఏసీ హెచ్చరిక

ప్రశ్న: పదో తరగతి ప్రశ్నాపత్రం లీక్ కాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు?

జవాబు: జిల్లాలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాం. ప్రశ్నాపత్రం లీక్ అయినా... ప్రశ్నలు రాసి బయటకు పంపినా.. చర్యలు తీవ్రంగా ఉంటాయి. ఏ చిన్న తప్పు జరిగినా సస్పెండ్ చేయడంతోపాటు వెంటనే చర్యలు తీసుకుంటాం. బాధ్యులను ఉద్యోగం ఉంచి తొలగించేంత కఠిన చర్యలు ఉంటాయి. సీఎస్‌లు, డిపార్టుమెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లు జాగ్రత్తగా ఉండాలి.

ప్రశ్న: టెన్త్ మూల్యాంకనం ఎప్పుడు మొదలవుతుంది...?

డీఈఓ, ఏసీ: పదో తరగతి పేపర్ల మూల్యాంకనం ఏప్రిల్ 3వ తేదీ ప్రారంభమవుతుంది. 9వ తేదీ వరకూ కొనసాగుతుంది.

ప్రశ్న: మూల్యాంకనానికి జిల్లాకు ఎన్ని పేపర్లు రావచ్చు, ఇప్పటికే ఎన్ని వచ్చాయి?

జవాబు: ఇతర జిల్లాల నుంచి అన్ని పేపర్లు కలిపి 1.50 లక్షల నుంచి 2 లక్షల వరకూ వచ్చే ఆస్కారం ఉంటుంది. ఇప్పటికే మూడు సబ్జెక్టుల పేపర్లు వచ్చాయి. వచ్చే నెల 3వ తేదీలోగా అన్ని పేపర్లు వస్తాయి. వాటిని పటిష్టమైన పోలీసుల బందోబస్తు నడుమ భద్రపరుస్తాం.

ప్రశ్న: స్పాట్‌కు ఎంత మంది చీఫ్, అసిస్టెంట్ ఎగ్జామినర్లు అవసరం..?

జవాబు: స్పాట్ విధుల నియామక ప్రక్రియ మొదలైంది. రెండు రోజుల్లో పూర్తి చేస్తాం. చీఫ్ ఎగ్జామినర్లు(సీఈ) 150మంది, అసిస్టెంట్ ఎగ్జామినర్లు 700 మంది, స్పెషల్ అసిస్టెంట్లు 220 మంది అవసరం. స్పెషల్ అసిస్టెంట్ల వివరాలు పంపాలని ఎంఈఓలను ఆదేశించాం. ప్రతి మండలం నుంచి సుమారు 10 మంది ఎస్‌జీటీల వివరాలను ఫార్మాట్‌లో పంపాలని సూచించాం.

ప్రశ్న: ప్రత్యేక అవసరాలున్న టీచర్లకు మినహాయింపు ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాల నేతలు అడుగుతున్నారు. మీరేమంటారు..?

జవాబు: దివ్యాంగ, చైల్డ్ కేర్, మెడికల్ లీవ్ తీసుకున్న, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న టీచర్లను స్పాట్ డ్యూటీకి మినహాయిస్తున్నాం. టెక్నికల్ సమస్యలతో ఆర్డర్ వస్తే... వెంటనే తమ దృష్టికి తీసుకొస్తే... మినహాయిస్తాం. 60 ఏళ్లు అంతకుపైబడిన వయసున్న టీచర్లు విల్లింగ్ ఉందని ఇస్తేనే స్పాట్ విధులకు నియమిస్తాం.

- ఆంధ్రజ్యోతి, అనంతపురం విద్య



పది పరీక్షల క్యాంపు కార్యాలయం

జిల్లేడుపూలే జీవనాధారం

హారాలు కూర్చి విక్రయిస్తున్న 'పురం'వాసి

నెలకు రూ.30వేలకు పైగా ఆదాయం



సేకరించిన జిల్లేడు పూలు

జిల్లేడు చెట్టు అన్నా, దాని ఆకులన్నా ఓ రకమైన వాసన వస్తాయని, దాని నుంచి వచ్చే పాలు ప్రమాదకరమని చాలా మంది వాటికి దూరంగా ఉంటారు. అయితే శివ పూజకు ఎంతో శ్రేష్ఠమైన జిల్లేడు పూలతో హిందూపురానికి చెందిన అరుణ్‌కుమార్ అనే వ్యక్తి ఉపాధి పొందుతున్నాడు. ముగ్గురు పిల్లల చదువు, కుటుంబ పోషణ కష్టంగా మారిన సమయంలో జిల్లేడు పూల హారాలు విక్రయించడం ప్రారంభించాడు. దీని ద్వారా కుటుంబపోషణ చక్కగా సాగిపోతుండ టంతో గత 16 ఏళ్లుగా జిల్లేడు పూల హారాల విక్రయాన్నే ఉపాధిగా చేసుకుని సాగుతున్నాడు.

-ఆంధ్రజ్యోతి, మడకశిర రూరల్



జిల్లేడుపూలను కోస్తున్న అరుణ్‌కుమార్

పొలాలకు వెళ్లి...

మడకశిర, పావగడ, కళ్యాణదుర్గం, కర్ణాటక సరిహద్దు గ్రామాల్లో ఎక్కువగా జిల్లేడు చెట్లు ఉన్నాయి. పొలాల గట్లు, బీడు భూముల్లో ఏపుగా పెరుగుతాయి. నీటి ఎద్దడిని తట్టుకుని ఎదగడం వీటి ప్రత్యేకత. దీంతో హిందూపురానికి చెందిన అరుణ్‌కుమార్ జిల్లేడు పూల కోసం ఆయా ప్రాంతాలకు భార్యతో కలిసి వెళ్తుంటారు. ఉదయం 5 గంటలకే ద్విచక్రవాహనంలో ఆయా ప్రాంతాలకు వెళ్లి జిల్లేడు పూలను సేకరించి సాయంత్రం 4 గంటలకు ఇంటికి చేరుకుంటారు. రాత్రి సమయంలో ఇంటిల్లిపాది కలిసి ఈ పూలతో హారాలు తయారుచేస్తారు. ఇలా నెలకు రెండు సార్లు పూలు సేకరించి హారాలు తయారు చేస్తారు.

బెంగళూరు మార్కెట్‌కు తరలింపు

ఇంటిలో తయారు చేసిన జిల్లేడు పూల హారాలు నెలకు రెండు రోజులు సోమ, గురువారాల్లో బెంగళూరుకు వెళ్లి విక్రయిస్తున్నట్లు అరుణ్‌కుమార్ తెలిపారు. హిందూపురం నుంచి రాత్రి 2 గంట సమయంలో బస్సులో బయల్దేరితే ఉదయం 4.30 గంటలకు బెంగళూరులోని పూల మార్కెట్ చేరుకుంటారు. అక్కడ వాటిని విక్రయించి ఉదయం 10 గంటలకు మళ్లీ హిందూపురం వచ్చేస్తారు. ఒక హారం రూ.20లతో అమ్ముతున్నట్లు తెలిపారు. ఇలా నెలకు దాదాపు రూ.30 వేల నుంచి రూ.35వేల దాకా ఆదాయం వస్తున్నట్లు అరుణ్‌కుమార్ తెలిపారు. అంతులో ఖర్చులు పోను రూ.15 వేల నుంచి రూ. 20 వేలు వరకు మిగులుతుందన్నారు. ఇలా ఏడాదిలో ఆరు నెలలపాటు ఉపాధి పొందుతూ జీవిస్తున్నట్లు తెలిపారు. మిగతా రోజుల్లో సాధారణ పూల హారాలు విక్రయిస్తున్నట్లు వెల్లడించారు.



విర బూసిన జిల్లేడు చెట్టు



విషమని తెలిసినా..

నాకు ఇద్దరు కుమార్తెలు ఇంటర్, డిగ్రీ చదువు చదువుతున్నారు. కుమారుడు పదో తరగతి చదువుతున్నాడు. పూలహారాల విక్రయం ద్వారా వచ్చిన సొమ్ముతోనే వారిని చదివిస్తున్నా. జిల్లేడు పూలు విషపూరితం. అందుకే పూలు కోసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటాం. చేతులకు గ్లౌజులు ధరిస్తాం. జిల్లేడు పాలు తగలకుండా కంటికి అద్దాలు పెట్టుకుంటాం. ఒకవేళ పాలు కంటిలో పడితే చూపు పోయే ప్రమాదం ఉంది. అందుకే తగు జాగ్రత్తలు తీసుకుంటాం. కోసిన పూలను ప్రత్యేక సంచిలో వేసుకుని, ఇంటికి తీసుకెళ్తాం. వాటిని హారాలు చేసి అమ్మేవరకు చాలా జాగ్రత్తలు పాటిస్తాం. జిల్లేడు పూల హారాలకు బెంగళూరులో మాత్రమే మార్కెట్ ఉండటంతో అక్కడికి తీసుకెళ్లి విక్రయిస్తున్నాం.

- అరుణ్‌కుమార్



జిల్లా పరిశ్రమల శాఖ కార్యాలయం



ఉపాధికి ఊతం

ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం.. నిరుద్యోగ యువతకు వరం

పుట్టపర్తి రూరల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యువతకు ఊతమిచ్చేందుకు కేంద్రప్రభుత్వం ముందుకు వచ్చింది. గ్రామీణ, పట్టణప్రాంతాల్లో ఉపాధి, ఉద్యోగాలు లేక ఇబ్బందిపడుతున్న యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో కేంద్రప్రభుత్వం ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకాన్ని అమలులోకి తెచ్చింది. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచి, ప్రగతికి బాటలు వేయాలని సంకల్పించింది. గ్రామీణ, నగర ప్రాంతాల్లో సూక్ష్మ, చిన్న పరిశ్రమలు నెలకొల్పడానికి ఈ పథకం కింద వివిధ రకాల పరిశ్రమలు, సేవారంగాలకు రుణాలు మంజూరు చేయాలని సంకల్పించింది. పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ఉత్సాహం చూపే యువతకు వివిధ రాయితీలు యూనిట్‌కు గరిష్ఠంగా రూ.50 లక్షల వరకు రుణాలు అందించనుంది. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటే మారుమూల గ్రామీణ ప్రాంతాలే కాక నగర ప్రాంతాల నిరుద్యోగ యువతకు ఓ కల్పతరువుగా మారనుంది. ఈ పథకంపై జిల్లా పరిశ్రమలశాఖ విస్తృతంగా అవగాహన కల్పిస్తోంది. ఈ పథకం ద్వారా గ్రౌండింగ్ పనులు పూర్తిచేసుకున్న యూనిట్లకు 15 నుంచి 35 శాతం వరకు రాయితీ లభిస్తోంది. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగులు, విశ్రాంత ఉద్యోగులు గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారికి వేర్వేరుగా రుణాలపై రాయితీ లభిస్తుంది.

ఇప్పటి వరకు అందిన

దరఖాస్తులు : 411

బ్యాంకులకు పంపినవి : 244

రుణం పొందినవి : 123

పరిశీలనలో ఉన్నవి : 14

మంజూరైన సొమ్ము : రూ.681.13లక్షలు

అర్హతలు

- ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి 18 సంవత్సరాల వయసు దాటినవారు అర్హులు.
- ఒక్కో పరిశ్రమ ఏర్పాటుకు రుణం రూ.50లక్షలు
- బ్యాంకు పూచీకత్తు తప్పనిసరిగా ఉండాలి.
- సేవారంగంలో పరిశ్రమ నెలకొల్పడానికి కనీస విద్యార్హత 8వ తరగతి పాసైఉండాలి.
- తయారీ రంగం పరిశ్రమకు యూనిట్ నెలకొల్పాలంటే 8వ తరగతి కంటే ఎక్కువ చదివి ఉండాలి.
- యూనిట్ ఏర్పాటైన తర్వాత రాయితీ సొమ్ము నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ అవుతుంది.
- కుటుంబంలో ఒకరు మాత్రమే అర్హులు (భార్య, భర్త కలిపి..)
- స్వయం సహాయక బృందాలు (ఏ ఇతర పథకాల కింద ప్రయోజనం పొందని బీపీఎల్‌కు చెందిన వారితో కలిపి)

పథకం కింద లభించే కొన్ని రకాల పరిశ్రమలు, సేవారంగాల జాబితా

పరిశ్రమలు (తయారీ రంగం)

- ఖాదీ, గ్రామీణ పరిశ్రమలు
- అల్యూమినియం వెనెటియన్‌షేడ్స్
- పత్తి, ఇతర వస్త్రాల పరిశ్రమలు
- పండ్లు, కూరగాయల ప్రాసెసింగ్
- అటవీ ఆధారిత ఉత్పత్తులు
- చేతితో తయారుచేసే కాగితం, ఫైబర్ పరిశ్రమలు

సేవారంగం

- గ్రామీణ ఇంజనీరింగ్, బయోటెక్
- డిస్ప్లే మానిటర్ల అసెంబ్లింగ్
- ఎలక్ట్రానిక్ గ్యాస్ లైటర్ల అసెంబ్లింగ్
- చిన్న వ్యాపార నమూనా (నాన్‌వోవెన్‌బ్యాగ్, పెన్ మేకింగ్, షాంపూ, డిటర్జెంట్ మొదలైనవి)
- ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ పరికరాలు (ఎల్ఈడీలైట్, ఇన్వర్టర్, బ్యాటరీ మొదలైనవి)
- రసాయన / పాలిమర్లు / ఖనిజాలు (అంటుకునే టేపులు, డిటర్జెంట్, రసాయనాలు)
- ఫారెస్ట్ ఇండస్ట్రీ





వివరాల కోసం..

- కేవీఐసీ వెబ్‌సైట్ https;//www.kviconline.gov.in/pmegpe-portal/pmeghome/index.jsp
- ఎంఎస్ఎంఈ వెబ్‌సైట్ https;//msme.gov.in.en2te.search.translate.goog/1-prime-ministers-employment-generation-programme-pmegp



సద్వినియోగం చేసుకోండి

జిల్లాలో ఈ పథకం పారిశ్రామిక అభివృద్ధికి ఎంతో దోహదపడుతుంది. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఇది మంచి అవకాశం. నిరుద్యోగ యువత ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నిరుద్యోగ యువతీ యువకులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు. ఉత్సాహవంతులు ముందుకు వస్తే వివరాలు తెలియచేస్తాం.

- నాగరాజ, జనరల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల శాఖ

వేసవి వచ్చేసింది. బయట ఎండ వేడిమికి విలవిల్లాడుతున్నారు. ఇళ్లలో ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ సమయంలో వృద్ధుల పరిస్థితి చెప్పనక్కర్లేదు. జాగ్రత్తలు తీసుకోకుంటే వడదెబ్బ బారిన పడటంతోపాటు కొన్నిసార్లు ప్రాణాపాయం సంభవించొచ్చని వైద్యులు సూచిస్తున్నారు. అప్రమత్తంగా ఉంటూ, సరైన జాగ్రత్తలు పాటిస్తే ఎండాకాలంలోనూ వృద్ధులు హాయిగా ఉండొచ్చని వైద్యులు సూచిస్తున్నారు. ఆ జాగ్రత్తలను జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఫైరోజ్‌బేగం వివరిస్తున్నారు.

- **వేసవిలో వృద్ధులకు ఇబ్బందులు**
- **పోషకాహారంతో ఆరోగ్యం**
- **నూనెలు.. మసాలాలు వద్దు**



మీరు జాగ్రత్త..!

పుట్టపర్తి రూరల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ఎండాకాలం అనగానే చెమటలు పట్టడం సర్వసాధారణం. అందువల్ల శరీరంలోని వేడి బయటకు వెళ్లి చల్లగా మారడానికి ఆస్కారం ఉంటుంది. వృద్ధుల్లో రక్తప్రసరణ తక్కువగా ఉండటంతో చెమటలు పట్టవు. అలా వేడి శరీరంలో ఉండిపోవడంతో వడదెబ్బ బారిన పడే అవకాశం ఉంటుంది. వయసు పైబడిన వారిలో ఎక్కువ మందికి మధుమేహం, రక్తపోటు వంటి ఆరోగ్య సమస్యలుంటాయి. వాటి నివారణకు వాడే మందుల కారణంగా చెమట పట్టే తత్వం తక్కువ ఉంటుంది. ఇదే సమయంలో మూత్రానికి ఎక్కువసార్లు వెళ్లాల్సి ఉంటుంది. తద్వారా శరీరంలో నీటిని కోల్పోతారు. హృదయ సంబంధిత, వణుకుడు వ్యాధులు ఉన్నవారు వాడే మందుల కారణంగానూ శరీరానికి చెమట పట్టే గుణాన్ని కోల్పోతారు. మానసిక సమస్యలతో బాధపడే వారిలోనూ ఈ ఇబ్బంది ఉంటుంది. మూత్రానికి ఎక్కువగా వెళ్లాల్సి వస్తుందన్న ఉద్దేశంతో కొందరు నీళ్లు తక్కువ తాగుతుంటారు. అదే సమయంలో వృద్ధుల్లో నీరు తాగాలనే ధ్యాస, దాహం వేసే గుణం మందగిస్తాయి. ఫలితంగా శరీరంలో మూడోవంతు నీటి ధాతువును కోల్పోతుంటారు. ప్రొస్టేట్ గ్రంధి, మూత్రకోశ వ్యాధి పీడితులు నీరు తక్కువ తాగడం ద్వారా శరీరం పొడారిపోయి వడదెబ్బ బారిన పడతారు.

జాగ్రత్తలు

వృద్ధులు వేసవిలో తప్పక నేత దుస్తులనే ధరించాలి. అవి వదులుగా ఉండాలి. వారు ఉండే గదులు చల్లగా ఉండేట్లు చూసుకోవాలి. తలనొప్పిగా ఉన్నా, కళ్లు తిరిగినా, వాంతులు, విరేచనాలు అవుతున్నా ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలి. ఈలోగా ఓఆర్ఎస్ తాగించాలి. కొబ్బరి నీళ్లు ఇస్తే శరీరానికి అవసరమైన లవణాలు అందుతాయి. పలచటి మజ్జిగ, తేలికగా అరిగే ఆహారం, ఎక్కువగా ద్రవపదార్థాలు తీసుకోవాలి. ఏప్రిల్, మే నెలల్లో వృద్ధులు బయటకు రాకపోవడమే ఉత్తమం.

వ్యాయామం.. ఆహారం..

- ఆరోగ్యవంతమైన జీవనం గడపడానికి వ్యాయామం ఒక సాధనం. వేసవిలోనూ వృద్ధులు క్రమం తప్పకుండా వ్యాయామం చేయవచ్చు. ఉదయాన్నే చేయడం ఉత్తమం. ఇందుకు సంబంధించి సమస్యలుంటే వైద్యుల సలహా తీసుకోవాలి.
- ఉదయాన్నే తేనీరు తీసుకుని శరీరం సహకరించే వ్యాయామం చేయాలి. వీలైనంత వరకు నడిస్తే సరిపోతుంది. యోగాసనాలు, ధ్యానం మంచిది.
- మజ్జిగ కలిపిన జావ పదార్థాలు తీసుకుంటే ఎండవేడిమిని తట్టుకోగలరు.
- పోషక విలువలు ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి. నూనెలు, మసాలాలతో తయారు చేసిన వాటికి దూరంగా ఉండాలి.
- తీసుకున్న ఆహారం అరిగేటట్టు, వ్యాయామం ఉండేట్లు చూసుకోవాలి.
- ఒకేసారి ఎక్కువగా తినేసి ఆయాస పడకుండా పలుసార్లు తిని శరీరం తేలికగా ఉండేలా జాగ్రత్తపడాలి.
- ఆకుకూరలు, పండ్లు తీసుకుంటే అమ్లజని ఉత్పత్తికి దోహదపడతాయి.
- మినరల్స్ ఒంటికి పట్టేలా నిమ్మరసం, తేనె, చిటికెడు ఉప్పు, పంచదార కలిపిన ద్రావకం ఎక్కువగా తీసుకోవాలి.



విద్యుత్ అదనపు లోడు క్రమబద్ధీకరణకు 50 శాతం రాయితీతో గృహ వినియోగదారులకు విద్యుత్తుశాఖ అవకాశం కల్పించింది. ఆ మేరకు ఈనెల 1 నుంచి జిల్లా విద్యుత్‌శాఖ అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. క్రమబద్ధీకరణకు ఈ ఏడాది జూన్ 30 చివరి తేదీగా నిర్ణయించారు. అంతలోపు వినియోగదారులు లోడు క్రమబద్ధీకరణ చేసుకోవాలని సూచిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఒక కిలో వాట్‌కు సంబంధించి 1.10లక్షల కనెక్షన్లు ఉన్నట్లు సంబంధిత అధికారుల లెక్కలు చెబుతున్నాయి.

- ఆంధ్రజ్యోతి, అనంతపురం రూరల్

భలే చాన్స్..!

- **విద్యుత్తు అదనపు లోడు క్రమబద్ధీకరణకు అవకాశం**
- **గృహ వినియోగదారులకు 50శాతం రాయితీ**
- **ఈఏడాది జూన్ 30 వరకు గడువు**

50శాతం రాయితీ

ప్రస్తుతం విద్యుత్తు వినియోగం బాగా పెరిగింది. ఈనేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత వినియోగానికి అనుగుణంగా వినియోగదారులు లోడు పునరుద్ధరణ చేసుకునేలా వీలు కల్పించింది. అంటే ప్రస్తుతం ఇళ్లలో వినియోగించే ఎలక్ట్రానిక్ పరికరాలకు వినియోగించే విద్యుత్తు అంచనా వేసి, కిలో వాట్లలో లెక్కిస్తారు. చాలా మంది వినియోగదారు లు ఇంటి విద్యుత్తుకు సంబంధించి ఒక కిలో వ్యాట్‌కు మాత్రమే డబ్బు చెల్లించి కనెక్షన్ తీసుకుంటారు. ప్రస్తుతం వినియోగం భారీగా పెరిగిన నేపథ్యంలో కొత్త కనెక్షన్లు తీసుకునేవారికి మినిమం 2కేవీ లేదంటే 3కేవీ వరకు



డిపాజిట్ వసూలు చేస్తున్నారు. పాత వాటికి సంబంధించిన కనెక్షన్లు అలానే ఉండిపోవడంతో విద్యుత్తు పరమైన సమస్యలు తలెత్తున్నాయి. అందుకే ఆ వినియోగదారుల నుంచి అదనపు లోడు క్రమబద్ధీకరణకు అవకాశం కల్పిస్తున్నారు. దీనివలన వినియోగదారు లకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయడానికి వీలుంటుందని సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు. ఇలాంటి కనెక్షన్లు జిల్లా వ్యాప్తంగా 1,10,735 ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఇందులో అనంతపు డివిజన్ పరిధిలో 45,494, గుత్తి డివిజన్‌లో 38,053 కనెక్షన్లు, కళ్యాణదుర్గం డివిజన్‌లో 27,188 కనెక్షన్లు ఉన్నాయి.

జూన్ ఆఖరివరకు అవకాశం

అదనపులోడు క్రమబద్ధీకరణకు ఈ ఏడాది జూన్ వరకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు విద్యుత్తు అధికారులు చెబుతున్నారు. సాధారణంగా కిలో వాట్ విద్యుత్తు కనెక్షన్ తీసుకోవాలంటే డెవలప్‌మెంట్ చార్జీ రూపంలో రూ.2వేలు చెల్లించాలి. సెక్యూరిటీ డిపాజిట్ రూ.200, దరఖాస్తు ఫీజు తదితరాలు విద్యుత్ శాఖకు చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పుడు 50శాతం రాయితీలో ఈ అవకాశాన్ని కల్పించినట్లు అధికారులు చెబుతున్నారు. కిలో వాట్ రూ.రెండు వేలుంటే.. అందులో సగం డబ్బు చెల్లిస్తే సరిపోతుందంటున్నారు. అదనపు చార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. వినియోగదారులు ఆన్‌లైన్‌లోనే ఈప్రక్రియను చేసుకోవచ్చని, అలాకాని పక్షంలో సంబంధిత విద్యుత్తు కార్యాలయాల్లో అధికారులను సంప్రదించి లోడు క్రమబద్ధీకరణ చేసుకునే అవకాశం ఉంది.

సద్వినియోగం చేసుకోవాలి



అదనపులోడు క్రమబద్ధీకరణకు ప్రభుత్వం ఇస్తున్న రాయితీ అవకాశాన్ని గృహ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలి. వినియోగదారులు విద్యుత్‌శాఖ వెబ్‌సైట్ ఏపీఎస్పీడీసీఎల్‌లో అదనపు లోడు క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోవచ్చు. స్థానిక విద్యుత్ సెక్షన్ కార్యాలయాలు, ఈఆర్‌ఓ కార్యాలయాల్లో కూడా సంప్రదించవచ్చు.

- శేషాద్రిశేఖర్, ఎస్ఈ, విద్యుత్ శాఖ, అనంతపురం జిల్లా



విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయం

విశ్వసనీయతకు మారుపేరు ఆంధ్రజ్యోతి

అట్టహాసంగా ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్ లక్కీడ్రా


కార్ అండ్ బైక్ రేస్ లక్కీడ్రాకు హాజరైన పాఠకులు


కన్సొలేషన్ బహుమతుల ఎంపిక

సంతోషంగా ఉంది..



ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్ లాటరీలో మొదటి బహుమతి రావడం సంతోషంగా ఉంది. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ నాకు ఫోన్ చేసి విషయం చెప్పడం మరిచిపోలేని అనుభూమతి. పదేళ్ల క్రితం నాకకు కన్సొలేషన్ బహుమతి వచ్చింది. మేము ఆంధ్రజ్యోతి అభిమానులం. పన్నెండేళ్లుగా క్రమం తప్పకుండా కొని చదువుతున్నాం. ఆంధ్రజ్యోతిలో ఉన్నది ఉన్నట్లు రాస్తారు. నైతిక విలువలు పాటిస్తారు. కూపన్లు పంపడానికి నా భర్త విశ్వనాథ్ సహకరించారు.

- టి. స్వప్న, కదిరి, మొదటి బహుమతి

చాలా ఆనందంగా ఉంది..



ఆంధ్రజ్యోతి లక్కీడ్రాలో ద్వితీయ బహుమతి రావడం చాలా ఆనందంగా ఉంది. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి నాకు ఫోన్ చేసి బహుమతి పొందారని చెప్పడంతో ఎంతో సంతోషించాను. మూడేళ్లుగా ఆంధ్రజ్యోతి పాఠకుడిగా ఉన్నాను. ప్రతి రోజూ ఆంధ్రజ్యోతి పత్రికను చదువుతుంటాను. విలువలు కలిగిన పత్రిక ఆంధ్రజ్యోతి. అలాంటి పత్రిక ద్వారా ద్వితీయ బహుమతిగా రిఫ్రిజిరేటర్ గెలుచుకోవడం ఆనందంగా ఉంది.

-మహబూబ్‌పీరా, కణేకల్లు, ద్వితీయ బహుమతి

పట్టలేనంత ఆనందంగా ఉంది



ఆంధ్రజ్యోతి పత్రికను రెండేళ్లగా కొనుగోలు చేస్తున్నాం. పేపర్‌లో వచ్చిన కూపన్లను కార్యాలయానికి పంపాం. లక్కీ డ్రాలో మూడో బహుమతిగా టీవీ వరించింది. ఫోన్ చేసి విషయం తెలియజేయగానే పట్టలేనంత ఆనందం కలిగింది. ఆంధ్రజ్యోతి యాజమాన్యానికి కృతజ్ఞతలు.

- మహాలక్ష్మి, లక్ష్మీచెన్నకేశవపురం, ధర్మవరం, మూడవ బహుమతి

(5వ పేజీ తరువాయి)

వారు అన్నారు. ఆంధ్రజ్యోతిని ఆదరిస్తున్న పాఠకులకు ఇలాంటి బహుమతులు మరింత ఉత్తేజాన్ని ఇస్తాయని అన్నారు. 'అక్షరం అండగా.. పరిష్కారమే అజెండాగా' పేరిట ఇటీవల ప్రారంభించిన కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారంలో భాగం కావడం అభినందనీయమని అన్నారు.

సరదా సన్నివేశం

ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్ లక్కీ డ్రా కార్యక్రమంలో సరదా సన్నివేశం చోటుచేసుకుంది. మొదటి విజేతను ఎంపిక చేసిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, విజేత టి.స్వప్నకు ఫోన్ చేశారు. ఆమె భర్త ఫోన్ లిఫ్ట్ చేయగా.. 'స్వప్న లక్కీ డ్రాలో మొదటి బహుమతి బైక్ గెలుచుకున్నారు..' అని ఎమ్మెల్యే తెలియజేశారు. ఆయన థాంక్యూ మేడం అంటూనే పక్కనే ఉన్న స్వప్నకు ఫోన్ ఇచ్చారు. ఆమెతో ఎమ్మెల్యే కాసేపు సరదాగా మాట్లాడారు. 'మీకు బైక్ తోలడం వచ్చా?' అని అడిగారు. ఇదే సందర్భంలో మరోమారు ఫోన్ అందుకున్న స్వప్న భర్త, 'మేడమ్... మీరు తీసిన మొదటి బహుమతి కూపన్ మాదే వచ్చింది...' అని మరోమారు ధన్యవాదాలు తెలిపారు. 'బైక్ మీరు తీసుకుంటారు కదా.. మీ భార్య స్వప్నకు స్కూటర్ తీసివ్వండి' అని ఎమ్మెల్యే అనడంతో అటువైపు నుంచి నవ్వులు వినిపించాయి. లక్కీ డ్రాలో పాల్గొనేందుకు వచ్చిన పాఠకుల్లోనూ అదే ఆనందం కనిపించింది. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి రెండో బహుమతి విజేతను ఎంపిక చేసేందుకు తీసిన కూపన్‌లో కణేకల్లుకు చెందిన మహబూబ్ పీరా పేరు వచ్చింది. ఆయనకు ఫోన్ చేసిన ఎమ్మెల్యే.. 'రంజాన్ మాసంలో మీకు బహుమతి వచ్చింది..' అని అభినందనలు తెలియజేశారు. మూడో బహుమతి కూపన్‌ను అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ అనంతరాముడు తీయగా.. ధర్మవరం పట్టణానికి చెందిన మహాలక్ష్మి పేరు వచ్చింది. తన కాలేజీ పేరు అనంత లక్ష్మి.. విజేత మహాలక్ష్మి అని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. విజేతకు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజర్ గోపాల్‌నాయుడు, బ్యూరో ఇన్‌చార్జి వెలుగు రామకృష్ణుడు, ఏబీఎన్ ప్రతినిధి బొబ్బూరి సురేష్‌బాబు, ప్రకటనల విభాగం డిప్యూటీ మేనేజర్ మారుతీప్రసాద్, డిప్యూటీ సర్క్యులేషన్ మేనేజర్ నారాయణస్వామి నాయక్, ప్రొడక్షన్ విభాగం అసిస్టెంట్ మేనేజర్ రమేష్, టెక్నికల్ హెడ్ నవీన్ కుమార్, సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

కన్సొలేషన్ బహుమతుల విజేతలు...

పేరు	ప్రాంతం
1. ఇల్లూరు సురేంద్రగుప్త	పామిడి
2. జి. హీరాలాల్‌రావు	గుంతకల్లు
3. ఎస్. గౌతమ్	ముదిగుబ్బ
4. ఎ. విజయలక్ష్మి	తాడిపత్రి
5. హేమావతి	అనంతపురం
6. ఎస్. నరసింహులు	కదిరి
7. జి. రమాబాయి	గుత్తి ఆర్ఎస్
8. పి. కొండయ్య	తాడిపత్రి
9. బి. శ్రీనివాసులు	నల్లచెరువు
10. ఎస్. రహంతుల్లా	ధర్మవరం
11. ఎం. ఫక్రుద్దీన్	అనంతపురం
12. కె. ఖసీఫా	గుంతకల్లు
13. పి అరుణశ్రీ	అనంతపురం
14. జి. చెన్నకేశవులు	హిందూపురం
15. ఎం. అబ్దుల్ రహిమాన్	హిందూపురం
16. కె. నాగసుధ	అనంతపురం
17. ఆకుల రాజ	అనంతపురం
18. డి. శ్రీచందన	ధర్మవరం
19. పి. సరోజమ్మ	అనంతపురం
20. ఎస్. ధనుంజయకుమార్	ఆత్మకూరు
21. జి. రాజ్యలక్ష్మి	గుంతకల్లు
22. సి. సౌజన్య	అనంతపురం
23. ఎం. సుజాత	కదిరి
24. డి. రామాంజనేయులు	అనంతపురం
25. ఎస్. తులసి	హిందూపురం
26. సాయిగణేష్	అనంతపురం
27. ఎస్. ఉమాదేవి	కొత్తచెరువు
28. డి. రమీజా	అనంతపురం
29. కె. సత్యప్రసాద్‌రావ్	మాలాపురం
30. బి. తనూజ	అనంతపురం
31. పి. హరి	శింగనమల
32. జి. యశోద	రాయదుర్గం
33. సి. గోవిందరాజులు	తాడిపత్రి
34. ఎ. మల్లికార్జున	అనంతపురం
35. కె. సురేష్‌బాబు	నల్లమాడ
36. సి. సరోజమ్మ	గుంతకల్లు
37. కె. నిజాముద్దీన్	పామిడి
38. డి. వెంకటరాజు	పెద్దపప్పూరు
39. ఎస్. చలపతి	అనంతపురం
40. వెంకటతులసి	అనంతపురం
41. ఎస్. పరమేష్	అనంతపురం
42. వి. శ్రీనివాసులు	అనంతపురం
43. బి. సత్యనారాయణ	కృష్ణాపురం
44. ఎస్. శ్రీనివాసులు	అనంతపురం
45. కె. శ్వేత	కదిరి
46. మాల ఆనందమ్మ	బెళుగుప్ప
47. పి. హరికృష్ణ	అనంతపురం
48. ఎం. సత్యనారాయణ	అనంతపురం
49. శివశంకర్	కదిరి
50. ఆర్. సరస్వతి	రాయదుర్గం
51. రామాయణం సరస్వతి	అనంతపురం
52. జి. నాగరాజు	ధర్మవరం
53. జే. మహేశ్వరీ	నార్పల
54. బి. గీతిక	అనంతపురం
55. సి. నాగరాజు	అనంతపురం
56. జి. సుశీల	గుంతకల్లు
57. జి. జయలక్ష్మి	తాడిపత్రి
58. వి. భరత్‌కుమార్	గుంతకల్లు
59. కె. రామాంజనేయులు	పెనుకొండ
60. ఏ. ఆదినారాయణ	అనంతపురం
61. జి. విజయలక్ష్మి	అనంతపురం
62. ఎస్. రహంతుల్లా	పెద్దవడుగూరు
63. బి. నాగభూషణం	కంబదూరు
64. సీకేఎస్ బాషా	హిందూపురం
65. కె. శ్రీరాములు	అనంతపురం
66. టి. రాజా	కదిరి
67. ఎం. విజయనాయుడు	గుంతకల్లు
68. ఎస్.వెంకటయ్య	తాడిపత్రి
69. ఎం. భారతి	కదిరి
70. ఆర్. చంద్రసింగ్	గాండ్లపెంట
71. ఎద్దుల కుమార్	గుత్తి
72. వై. విశ్వేశ్వరయ్య	హిందూపురం
73. ఆర్. వీనప్ప	అనంతపురం
74. కె. వెంకటపవన్‌కుమార్	బెంగళూరు
75. ఆర్. ప్రేమాన్విత	అనంతపురం
76. జి. శ్రీనివాసులు	బత్తలపల్లి
77. శ్రీలక్ష్మి	బెంగళూరు
78. వై. శ్రీపతి	అనంతపురం
79. సి. రామముని	అనంతపురం
80. కె. చంద్రశేఖర్	యాడికి
81. చేతన్‌సాయి	అనంతపురం
82. పి. కిరణ్‌కుమార్	బెంగళూరు
83. జి. శివప్రకాష్	యాడికి
84. జి. శ్రీనివాసులు	శెట్టూరు
85. వి. వెంకటేశులు	డి. హోన్నూరు
86. ఎం. ఖాదర్‌బాషా	తాడిపత్రి
87. సి. పార్వతి	అనంతపురం
88. ఎం. నవీన్‌కుమార్	ముదిగుబ్బ
89. కె. సీతాలక్ష్మి	బెంగళూరు
90. కేవీ మయాంక్‌సాయి	అనంతపురం
91. ఎస్. మల్లికార్జున	గుంతకల్లు
92. ఏ. రామాంజనేయులు	గుత్తి
93. పి. నరసింహులు	ధర్మవరం
94. జి. జయప్రకాష్	మామిళ్లకుంట క్రాస్
95. శ్రీ దివ్య సిల్క్స్ అండ్ శారీస్	ధర్మవరం
96. పి. త్రిపుర	బుక్కరాయసముద్రం
97. డీకేఎల్ సురేష్‌బాబు	హిందూపురం
98. బి. జయరంగప్ప	అనంతపురం
99. బి. ఉదయభాస్కర్	ఉరవకొండ
100. బి. రాజేంద్రప్రసాద్	కక్కలపల్లి
101. ఎం. విశ్వేశ్వరయ్య	కదిరి
102. బి. నవ్య తేజస్విని	మామిళ్లకుంట క్రాస్
103. జి.పుల్లయ్య	తాడిపత్రి
104. వై. పుష్పలత	అనంతపురం
105. బి. ఆనంద్	రుద్రంపేట
106. జీ.ఎల్. వెంకటేష్‌గుప్త	హిందూపురం
107. బి. నాగలిఖిత్	అనంతపురం
108. జి. త్రివిక్రమ్ రాజు	బళ్లారి
109. టి. కవిత	అనంతపురం
110. సి. రామ్మోహన్‌రెడ్డి	ఎన్‌పీ కుంట
111. జి. రహీమ్ బాష	అనంతపురం
112. ఎ. చిట్టమ్మ	ఉరవకొండ
113. కేవీ నాగరాజు	బెంగళూరు
114. బి. వామిక	అనంతపురం
115. బి. కుళ్లాయప్ప	బళ్లారి
116. ఎన్. జానకీరాములు	అనంతపురం
117. జే. రాజేంద్రప్రసాద్	అనంతపురం
118. సి. సువార్తమ్మ	బళ్లారి
119. ఓంకార్	ఆకుతోటపల్లి
120. ఎస్. రాజేశ్వరీ	అనంతపురం
121. విజయ్‌కుమార్	అనంతపురం
122. జి. చంద్రశేఖర్	వజ్రకరూరు
123. ఆర్. రమేష్	పెనుకొండ
124. ఎస్. అబ్దుల్ జిలాన్	మడకశిర
125. డి. లోకేష్	గార్లదిన్నె


లక్కీడ్రా తీస్తున్న పాఠకులు

గుంతకల్లు మీదుగా ప్రత్యేక రైలు

గుంతకల్లు, మార్చి25(ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని బెంగళూరు-కలబురగి మధ్య (వయా గుంతకల్లు) అప్ అండ్ డౌన్ ట్రిప్ ప్రత్యేక రైలును నడపనున్నట్లు రైల్వే అధికారులు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఎస్ఎంవీటీ బెంగళూరు-కలబురగి ప్రత్యేక రైలు (నం. 06519) ఈనెల 28వ తేదీ రాత్రి 9.15 గంటలకు బెంగళూరులో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.40 గంటలకు కలబురగికి చేరుకుంటుందన్నారు. తిరుగు ప్రయాణపు రైలు (నం.06520) ఈనెల 29వ తేదీ ఉదయం 9.35 గంటలకు కలబురగిలో బయలుదేరి అదేరోజు రాత్రి 8 గంటలకు బెంగళూరు చేరుకుంటుందని తెలియజేశారు. ఈ రైలు యల్హంక, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, మంత్రాలయం రోడ్డు, రాయచూరు, యాద్గిర్, షంషాబాద్ స్టేషన్ల మీదుగా గమ్యస్థానానికి చేరుకుంటుందన్నారు.

వసూళ్ల లక్ష్యం రూ.19.79 కోట్లు

మార్కెట్ కమిటీలకు టార్గెట్లు
అనంత జిల్లాకు రూ.13.93కోట్లు..
శ్రీసత్యసాయి జిల్లాకు రూ.5.86 కోట్లు

అనంతపురంరూరల్, మార్చి25 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని మార్కెట్ కమిటీలకు సంబంధిత ఉన్నతాధికారులు లక్ష్యాలను నిర్ణయించారు. స్థానిక జిల్లా మార్కెటింగ్ శాఖ ఏడీ కార్యాలయంలో ఆర్జేడీ రామాంజనేయులు మంగళవారం మార్కెట్ యార్డుల కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. రెండు జిల్లాల్లోని మార్కెట్ కమిటీలకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మార్కెట్ ఫీజు వసూళ్ల టార్గెట్లు కేటాయించారు. అనంతపురం జిల్లాలోని తొమ్మిది కమిటీలకు రూ.13.93 కోట్లు నిర్ణయించారు. శ్రీసత్యసాయి జిల్లాలోని 8 మార్కెట్ యార్డులకు రూ.5.86కోట్ల లక్ష్యాలను నిర్ధేశించారు. ఈసందర్భంగా ఆర్జేడీ మాట్లాడుతూ.. గతేడాది మార్కెట్ కమిటీల లక్ష్యాలు, వసూళ్లను దృష్టిలో ఉంచుకుని టార్గెట్లు నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మార్కెటింగ్ శాఖ ఏడీలు సత్యనారాయణ చౌదరి, మూర్తి, ఆయా యార్డుల కార్యదర్శులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ	పన్ను వసూళ్ల లక్ష్యం
అనంతపురం	రూ.5.25 కోట్లు
గుత్తి	రూ.29 లక్షలు
గుంతకల్లు	రూ.75 లక్షలు
కళ్యాణదుర్గం	రూ.70 లక్షలు
రాప్తాడు	రూ.51 లక్షలు
రాయదుర్గం	రూ.1.84 కోట్లు
శింగనమల	రూ.1.22 కోట్లు
తాడిపత్రి	రూ.2.42 కోట్లు
ఉరవకొండ	రూ.95 లక్షలు
ధర్మవరం	రూ.64లక్షలు
గోరంట్ల	రూ.78 లక్షలు
హిందుపురం	రూ.2.10 కోట్లు
కదరి	రూ.95 లక్షలు
మడకశిర	రూ.24 లక్షలు
పెనుకొండ	రూ.20 లక్షలు
పుట్టపర్తి	రూ.80 లక్షలు
తనకల్లు	రూ.15 లక్షలు

అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్


అరెస్ట్ వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పీ

మూడు పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఐదుగురు నిందితులు..
18 ద్విచక్రవాహనాల స్వాధీనం

అనంతపురం క్రైం, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనాలు చోరీ చేసే అంతర్ జిల్లా ముఠాలను అనంతపురం పోలీసులు అరెస్టు చేశారు. సీసీఎస్, వన్‌టౌన్, త్రీటౌన్ పోలీసులు సంయుక్తంగా ఐదుగురిని అదుపులోకి తీసుకుని, రూ.16లక్షల విలువైన 18 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు ఎస్పీ డీవీ రమణమూర్తి మంగళవారం కేసు వివరాలను వెల్లడించారు.

నిందితులు వీరే..

అనంతపురం భవానీనగర్‌కు చెందిన వనరస జితేంద్ర, ఇందిరానగర్‌కు చెందిన షేక్ తౌహిత్, కదిరి మండలం ముత్యాల చెరువుకు చెందిన నల్ల నాచప్పగారి గణేష్, నూర్ మహమ్మద్, ఓ బాలుడు.

ముఠాలుగా ఏర్పడి..

పట్టుబడిన ఐదుగురు ముఠాలుగా ఏర్పడి అనంతపురం, కడప జిల్లాలలో ద్విచక్రవాహనాలను ఎత్తుకెళ్లారు. మద్యం, జూదానికి బానిసలై.. డబ్బుకోసం చోరీలకు పాల్పడ్డారు.

- వనరస జితేంద్ర అలియాస్ సిద్దు ఒక్కడే చోరీలకు పాల్పడేవాడు. ఇతను డ్రైవర్‌గా పనిచేసేవాడు. ఒక్కడే వెళ్లి పార్కింగ్ ప్రదేశాల్లో ద్విచక్రవాహనాలను ఎత్తుకెళ్లాడు. ఇతనిపై అనంతపురం టూటౌన్, త్రీటౌన్, రూరల్, గుత్తి పోలీస్‌స్టేషన్ల పరిధిలో 8 కేసులున్నాయి.
- షేక్ తౌహిద్ అలియాస్ సోనూ మరో బాలుడితో కలిసి ముఠాగా ఏర్పడ్డారు. కార్పెంటర్‌గా పనిచేసే షేక్ తాహిద్, అతడి స్నేహితుడు (మైనర్) దొంగతనాలకు పాల్పడ్డారు. అనంతపురం వన్‌టౌన్, ధర్మవరం టూటౌన్ పోలీసస్టేషన్ల పరిధిలో ఇద్దరిపై ఆరేసి కేసులున్నాయి. మైనర్‌పై రెండు బైక్ చోరీ కేసులున్నాయి.
- నల్లనాచప్ప గారి గణేష్ బేల్దారిగా, నూర్ మహమ్మద్ బైక్ మెకానిక్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇద్దరిదీ ఒకే ఊరు.. స్నేహితులు. వీరిపై ఆరు కేసులున్నాయి. ఐదు కేసులు కడప జిల్లాలో, ఒక కేసు అనంతపురంలో నమోదైంది.
- ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు అనంతపురం అర్బన్ డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అనంతపురం సీసీఎస్, వన్‌టౌన్, త్రీటౌన్ సీఐలు జైపాల్‌రెడ్డి, ఇస్మాయిల్, రాజేంద్రనాథ్‌యాదవ్, శాంతిలాల్, తమ సిబ్బందితో ప్రత్యేక బృందంగా ఏర్పాడ్డారు. విశ్వసనీయ సమాచారం మేరకు అనంతపురంలోని ఎస్‌జేఆర్ ఫంక్షన్ హాల్ వద్ద నిందితులను అరెస్ట్ చేశారు.

వృద్ధురాలి అనుమానాస్పద మృతి


లక్ష్మీదేవి (ఫైల్)

యాడికి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రానికి చెందిన చెన్నంశెట్టి లక్ష్మీదేవి (80) మృతి అనుమానాస్పదంగా మారింది. స్థానిక హైస్కూల్ సమీపాన ఉన్న వంకలో గుర్తు తెలియని మహిళ మృతదేహం పడి ఉందని మంగళవారం పోలీసులకు సమాచారం అందింది. ఎస్ఐ వెంకటరమణయ్య, ఏఎస్ఐ వెంకటేష్ సిబ్బందితో కలిసి వంక వద్దకు వెళ్లారు. కంపచెట్ల మధ్య కుక్కలు పీక్కు తింటున్న ఒక మహిళ మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఆ మహిళ ఆనవాళ్లు గుర్తుపట్టలేని విధంగా ఉన్నాయి. ఈనెల 18న యాడికిలోని ఆంజనేయస్వామి గుడి ఎదురుగా నివాసం ఉంటున్న మతిస్థిమితం చెన్నంశెట్టి లక్ష్మీదేవి కనబడటం లేదన్న విషయం సోషల్‌మీడియాలో వైరల్ అయ్యింది. సోషల్‌మీడియాలో సమాచారం పెట్టిన నెంబర్‌కు పోలీసులు మృత దేహం వద్ద నుంచే ఫోన్‌చేసి వివరాలు వెల్లడించారు. వెంటనే మృత దేహం వద్దకు రావాలని తెలిపారు. సమాచారం అందుకున్న మల్లికార్జున అనే వ్యక్తి అక్కడికి వచ్చి మృతి చెందినది తమ తల్లి అని, పేరు చెన్నంశెట్టి లక్ష్మీదేవి అని తెలిపారు. మృతదేహంపై చీర, ఆమె తలవెంట్రుకలు, మెడలోని నల్లపూసల దండ ఆధారంగా ఆమె తన తల్లి అని గుర్తించాడు. మతిస్థిమితం లేక వారంరోజుల కిందట ఇంటి నుంచి వెళ్లిపోయిందని, ఎంత గాలించినా ఆమె ఆచూకీ లభించలేదని తెలిపారు. మల్లికార్జున ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతురాలికి భర్త లక్ష్మయ్య, వివాహితులు అయిన ఇద్దరు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

'నవోదయ'కి 37 మంది విశ్వం విద్యార్థుల ఎంపిక

తిరుపతి(విద్య), మార్చి25 (ఆంధ్రజ్యోతి): జవహర్ నవోదయ విద్యాలయాల్లో 2025-26 విద్యాసంవత్సరానికి నిర్వహించిన ప్రవేశపరీక్షల్లో తిరుపతికి చెందిన విశ్వం విద్యాసంస్థల విద్యార్థులు 37మంది ఎంపికైనట్లు కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, స్కూల్ చైర్మన్ డాక్టర్ ఎన్.విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. విక్రమ్, గోపిక, జీవన్, సాయిరెడ్డి, శరత్‌చంద్ర, నవదీప్‌యాదవ్, జాహ్నవి, జశ్వంత్, మిథున్, మిహాల్, నితీష్‌సాయి, సోహిని, అభ్యుదయ, సోహిత్‌తోపాటు మొత్తం 37మంది సీట్లు సాధించారన్నారు. 35 సంవత్సరాలుగా జాతీయస్థాయిలో నిర్వహించే సైనిక్, నవోదయ, మిలటరీస్కూల్స్ ప్రవేశపరీక్షల్లో తమ విద్యార్థులు విజయపరంపరని కొనసాగిస్తున్నారని చెప్పారు. ఉత్తమ ఫలితాలతోపాటు అత్యుత్తమ మార్కులు, ర్యాంకులు సాధిస్తుండడం సంతోషంగా ఉందంటూ విద్యార్థులను అభినందించారు. ఎంపికైన వారికి కరస్పాండెంట్ ఎన్.తులసీవిశ్వనాథ్, అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్‌రెడ్డి, విశ్వశ్రీ, టీచర్లు అభినందనలు తెలిపారు.


నవోదయలో సీట్లు సాధించిన విద్యార్థులు

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ బుధవారం సాయంత్రం	సహర్ గురువారం ఉదయం
కదిరి:	6.31	5.01
ధర్మవరం:	6.36	5.01

న్యూస్ బాక్స్

జవహర్ నవోదయకు ఎంపిక


లౌకిక

కదిరిఅర్బన్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని వీరుపల్లిపేట మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న లౌకిక జవహర్ నవోదయ పాఠశాలకు ఎంపికైనట్లు ఉపాధ్యాయుడు ప్రభంజనరెడ్డి మంగళవారం తెలిపారు. లౌకికను ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.

బిల్లు చెల్లించలేదని కరెంట్ కట్

ధర్మవరంరూరల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని ధర్మపురి ఎస్సీకాలనీలో విద్యుత్‌శాఖ డీఈ శివరాం, ఏఈ జానకీరామయ్య, హెల్పర్ గోపాల్‌నాయక్ మంగళవారం పర్యటించారు. పాత కరెంట్ బిల్లులు చెల్లించని పలువురి ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు తొలగించారు. దీంతో ఆ కాలనీవాసులు వారితో వాదనకు దిగారు. 200 యూనిట్లు కంటే ఎక్కువగా కరెంట్‌ను వినియోగించుకుంటున్నారని, తమ చేతిలో ఏమిలేదని, మీటర్లలో చూపిస్తోందని, ఉన్నతాధికారుల ఆదేశాలతోనే బకాయిలు కట్టించుకునేందుకు వచ్చామని, ఆ అధికారులు తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి తమ ఇళ్లకు కరెంట్ సరఫరా చేయాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కళాశాలలనూ ఒంటిపూటే నిర్వహించాలి


డీఐఈఓకు వినతిపత్రం ఇస్తున్న గెస్ట్ లెక్చరర్లు

ధర్మవరం, మార్చి 25(ఆంధ్రజ్యోతి): వేసవి కాలం దృష్ట్యా ఉదయం పూట మాత్రమే జూనియర్ కళాశాలలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఒప్పంద అధ్యాపకుల సంఘం నాయకులు కోరారు. మంగళవారం ఈ మేరకు డీఐఈఓ రఘునాథరెడ్డికి వినతిపత్రం ఇచ్చిన వారు మాట్లాడారు. ఇంటర్ రెండో సంవత్సరం విద్యార్థులకు తరగతులు నిర్వహించాలని బోర్డు నిర్ణయించిందని, వేసవికాలంలో అధ్యాపకులు, విద్యార్థులకు ఇబ్బందిగా ఉంటుందని, కావున కళాశాల తరగతులను మధ్యాహ్నం వరకే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఇందులో ఆ సంఘం జిల్లా నాయకులు పెద్దన్న, కేశవరెడ్డి, హఫీజ్‌ఖాన్, శంకరప్ప, సుజాత, లలిత, క్రిష్ణయ్య, రంగారెడ్డి పాల్గొన్నారు.

రీసర్వేపై గ్రామసభలు

ఓబుళదేవరచెరువు, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓడీ చెరువు, తిప్పేపల్లిలో రీసర్వేపై గ్రామసభలను మంగళవారం నిర్వహించారు. తహసీల్దార్ అనంతచారి మాట్లాడుతూ.. భూ రీసర్వే వల్ల గ్రామాల్లో అనేక దశాబ్దాల నుంచి ఉన్న భూ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రైతులు దగ్గరుండి భూములు సర్వే చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పిట్టా ఓబులరెడ్డి, మండల కన్వీనర్ జయచంద్ర, తుమ్మల మహబూబ్ బాషా, ఆర్ఐ శ్రీనివాసరెడ్డి, వీఆర్ఓ బాలప్ప, శ్రీలత, సర్వేయర్లు వెంకటేష్, శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

భూ సమస్యలపై ఆర్డీఓ విచారణ

ముదిగుబ్బ, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని దొరిగల్లు గ్రామంలో భూ సమస్యలపై ధర్మవరం ఆర్డీఓ మహేశ్ మంగళవారం విచారణ చేపట్టారు. ఆ గ్రామానికి చెందిన తిరుపాల్ నాయక్, శ్రీనివాసులు నాయక్, నారాయణమ్మ అనేక సంవత్సరాలుగా భూమిని సాగు చేసుకుంటున్నారు. రీసర్వేలో ఆన్‌లైన్‌లో వీరు పేర్లు కాకుండా వేరే వ్యక్తుల పేర్లు నమోదయ్యాయి. దీనిపై బాధితులు ఇటీవల ఆర్డీఓ మహేశ్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన మంగళవారం మండల రెవెన్యూ అధికారులతో కలిసి దొరిగల్లుకు వెళ్లి.. విచారణ చేశారు. పూర్తి విచారణ చేసి నివేదికను పంపాలని మండల అధికారులను ఆదేశించారు. ఆయన వెంట తహసిల్దార్ నారాయణస్వామి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

నేడు ఇఫ్తార్ విందు

బుక్కపట్నం, మార్చి 25(ఆంధ్రజ్యోతి): పుట్టపర్తి పరిధి యనములపల్లి వద్ద రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్‌బాషా మంగళవారం ప్రకటనలో తెలిపారు. భారీ సంఖ్యలో ముస్లింలు ఈ విందులో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పన్నులపై 50 శాతం వడ్డీ రాయితీ

ధర్మవరం, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి, ఖాళీస్థలాల పన్నుల విషయంలో ఈ ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న పాత బకాయిలతో పాటు ఈ ఏడాది పన్నుపై విధించిన వడ్డీలో 50 శాతం మినహాయింపు ఇస్తున్నామని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా గతంలో వడ్డీతో సహా పన్ను చెల్లించిన వారికి కూడా వడ్డీ 50 శాతం మినహాయింపు వర్తిస్తుందన్నారు. ఈ వడ్డీ మాఫీ పొందాలంటే పన్నుచెల్లింపు దారులు బకాయి ఉన్న మొత్తాన్ని ఈ ఆర్థిక సంవత్సరంతో సహా ఒకే సారి ఈనెల 31 లోగా చెల్లించాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పన్నులను మున్సిపల్ కార్యాలయం, ఎల్‌పీ సర్కిల్ అన్న క్యాంటీన్ పక్కన గల సచివాలయం, పార్థసారథి నగర్-2 సచివాలయం లేదా ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చన్నారు.

పాఠశాలలో క్రీడలకు నిధులివ్వాలి

బత్తలపల్లి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలకు నిధులు ఇవ్వాలని దంపెట్ల సర్పంచ్ చల్లా కరుణాకర్‌నాయుడు కోరారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇందులో దంపెట్ల సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలల్లో క్రీడామైదానాలు ఉండవని, ప్రభుత్వ పాఠశాలలో క్రీడామైదానాలు ఉన్నా క్రీడా సామగ్రి ఉండదని వాపోయారు. ప్రభుత్వ పాఠశాలలకు నిధులు ఇస్తున్నా.. కనీస క్రీడా సామగ్రిని కూడా విద్యార్థులకు అందుబాటులో ఉంచడం లేదని ఆరోపించారు. ఎంఈఓ చాముండేశ్వరి మాట్లాడుతూ.. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్తానన్నారు. ఎంపీపీ త్రివేణి మాట్లాడుతూ.. ఈ ఏడాది మండలానికి తాగు నీటి అవసరాలకు రూ. 50 లక్షలకు పైగా ఖర్చు చేశామన్నారు. ఈ కార్యక్రమములో ఎంపీడీఓ నరసింహనాయుడు, ఏఓ శ్రీనివాసులు, పశువైద్యాధికారి గురునాథ్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ శివయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జ్యోతిసింగ్, వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి పాల్గొన్నారు.

బాలుడి అదృశ్యం


నాగచైతన్య

ధర్మవరం, మార్చి 25(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఇందిరమ్మకాలనీకి చెందిన నరసింహులు కుమారుడు గుజ్జల నాగచైతన్య కనిపించకుండా పోయాడు. దీనిపై ఆ బాలుడి వదిన గుజ్జల సుమలత మంగళవారం ఫిర్యాదు చేసినట్లు టూటౌన్ పోలీసులు తెలిపారు. ఈనెల 24వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లిన నాగచైతన్య తిరిగి రాలేదు. బంధువులు, స్నేహితుల ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో పోలీసులను ఆశ్రయించారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వైసీపీ హయాంలో ఆరోగ్య ఉపకేంద్రం కూల్చివేత





నాడు గొట్లూరులో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రం, నేడు భవనాన్ని తొలగించడంతో ఖాళీగా ఉన్న స్థలం, పాత పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఆరోగ్య ఉపకేంద్రం

- గ్రామకంఠం భూమి అని..
- అనుమతులు తీసుకోకుండానే.. భవనం తొలగింపు
- పాత పంచాయతీ కార్యాలయ భవనంలో వైద్య సేవలు
- గొట్లూరులో వైసీపీ నాయకుల దుశ్చర్య

ధర్మవరంరూరల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ఆ గ్రామప్రజలకు అందుబాటులో ఉన్న ఆరోగ్య కేంద్రం భవనాన్ని నాడు వైసీపీ నాయకులు కూల్చివేశారు. గ్రామకంఠం భూమి అని ఆ భవనాన్ని కూల్చివేసి చదును చేశారు. ఈ ఘటన మండలంలోని గొట్లూరు గ్రామంలో చోటుచేసుకుంది. ఈ గ్రామంలో గత 30 ఏళ్ల క్రితం ఆరోగ్య ఉపకేంద్రం భవనాన్ని నిర్మించారు. నాటి నుంచి ఆ గ్రామస్థులకు ఆ ఉపకేంద్రంలో వైద్యసేవలు అందేవి. ఆరోగ్య ఉపకేంద్రం ఆంజనేయస్వామి గుడి సమీపంలోనే ఉంది. ఆ గుడి కమిటీ సభ్యులంతా వైసీపీ నాయకులే. దీంతో ఆ గుడికి సంబంధించి వంటలు చేసుకోవడానికి స్థలం కావాల్సి వచ్చింది. దీంతో పక్కనే ఉన్న ఆరోగ్య ఉప కేంద్రం భవనాన్ని తొలగించేందుకు కుట్రపన్నారు. అందులో భాగంగా ఆ భవనం గ్రామ కంఠం భూమిలో ఉందంటూ.. ఎలాంటి ఉన్నతాధికారుల అనుమతులూ లేకుండా.. వైద్యశాఖ అధికారులకు తెలపకుండా.. గంటలోపే ఆ భవనాన్ని నేలమట్టం చేశారు. వారికి వైసీపీ పాలకుల అండదండలు ఉండటంతో వైద్య సిబ్బంది చేసేదేమీ లేక.. మందులు, ఫర్నీచర్‌ను పాత పంచాయతీ భవనంలోకి మార్చారు. నాటి నుంచి ఆరోగ్య ఉపకేంద్రాన్ని అందులోనే నిర్వహిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఇలా రూ.లక్షలు వెచ్చించి ప్రజల కోసం నిర్మించిన ప్రభుత్వ భవనాన్ని వైసీపీ నాయకులు కూల్చివేసి ప్రజాధనాన్ని వృథా చేశారు. మొదట్లో ఆ భవనాన్ని తొలగిస్తుంటే కొత్తది నిర్మిస్తారని అనుకున్న గ్రామస్థులు.. ఆ తర్వాత అసలు విషయం తెలుసుకొని.. నివ్వెరపోతున్నారు. అయితే ఎప్పుడైనా పంచాయతీ అధికారులు ఆ భవనం ఖాళీ చేయాలని ఆదేశిస్తే ఆరుబయటే వైద్య సేవలు అందించే పరిస్థితి వస్తుందని వైద్యశాఖ అధికారులు అంటున్నారు. కావున ప్రభుత్వం స్పందించి ఆరోగ్యఉపకేంద్రానికి ఓ భవనాన్ని నిర్మించాలని ఆ గ్రామస్థులు కోరుతున్నారు.

గ్రామకంఠం భూమి అని..

ప్రభుత్వం నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రం ఉండే స్థలం అప్పట్లో గ్రామకంఠం భూమి అని చెప్పి తొలగించినట్లు తెలిసింది. ప్రజలు ఇబ్బంది పడకుండా పాత పంచాయతీ భవనం ఉంటే గ్రామస్థులతో చర్చించి అందులోనే ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నాం.

-డాక్టర్ పుష్పలత, మండల వైద్యాధికారి, ధర్మవరం

వడదెబ్బ పట్ల జాగ్రత్త

ముదిగుబ్బ పీహెచ్‌సీ వైద్యాధికారి శ్వేత

ఇంటర్వ్యూ interview



ముదిగుబ్బ, మార్చి 25(ఆంధ్రజ్యోతి): వేసవి కాలంలో పిల్లలు, మహిళలు, వృద్ధులు వడదెబ్బకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి శ్వేత సూచించారు. రోజురోజుకూ ఎండలు ఎక్కువ అవుతున్నాయని, సాధ్యమైనంత ఇంటిపాటునే ఉండాలని, అవసరమైతేనే బయటకు రావాలని అన్నారు. ఆమెతో నిర్వహించిన ఇంటర్వ్యూ ఇలా సాగింది.

ప్రశ్న: ప్రస్తుత సీజనల్ వ్యాధుల గురించి వివరిస్తారా..

జవాబు: ప్రస్తుతం ఎండల వల్ల డీహైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదముంది. వాంతులు, విరేచనాలు అధికం కావచ్చు. జింక్, ఓఆర్‌ఎస్ సంబంధిత మందులు తీసుకోవడం వల్ల రక్షణ పొందవచ్చు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నాం.

ప్రశ్న: సిబ్బంది, మందుల కొరత ఉందా.. ?

జవాబు: ప్రతిరోజూ ఆస్పత్రికి 120 నుంచి 150 మంది దాకా రోగులు వస్తున్నారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయి. సిబ్బంది కొరత కూడా లేదు.

ప్రశ్న: పాము.. కుక్క కాటుకు మందులున్నాయా?

జవాబు: పాము కాటుకు ఏఎస్‌వీ వ్యాక్సిన్ అందుబాటులో ఉంది. సకాలంలో ఆస్పత్రికి తీసుకొని వస్తే భయపడాల్సిన అవసరం లేదు. ఇక కుక్క కాటుకు ఏఆర్‌వీ వ్యాక్సిన్‌లు అందుబాటులో ఉన్నాయి. కుక్క కాటును నిర్లక్ష్యం చేయరాదు.

ప్రశ్న: వడదెబ్బపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు

జవాబు: ప్రస్తుతం వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. గొడుగు, టోపి లేదా రుమాలు తలపై ఉంచుకోవాలి. తరచూ కొబ్బరి నీళ్లు, రోజుకు నాలుగు లీటర్ల మంచినీరు తీసుకోవాలి. ఎక్కువగా నీడ ప్రదేశంలో ఉండాలి. ఓఆర్‌ఎస్, మజ్జిగ, మంచినీరు అధికంగా తీసుకోవాలి. వడదెబ్బ తగిలిన వ్యక్తిని నీడ ప్రదేశంలో ఉంచాలి. తడిగుడ్డతో శరీరం తుడవాలి. దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలి.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించండి



ధర్మవరంలో తహసీల్దార్‌కు, ముదిగుబ్బలో సీఎస్‌డీటీకి వినతిపత్రం ఇస్తున్న రేషన్ డీలర్లు, టీడీపీ నాయకులు

వినతిపత్రాలు ఇచ్చిన టీడీపీ నాయకులు, బాధితులు

ధర్మవరం రూరల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని టీడీపీ నాయకులు అధికారులకు మంగళవారం వినతి పత్రాలను అందజేశారు. ధర్మవరం మండలంలోని డీలర్లు టీడీపీ నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌చార్జి మహేష్‌చౌదరి ఆధ్వర్యంలో తహసీల్దార్ నటరాజకు వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో బఫర్ స్టాకు సమస్యతో ప్రస్తుతం డీలర్లు ఇబ్బందులు పడుతున్నారని, ప్రతి నెలా బఫర్‌స్టాకుతో రేషన్‌బియ్యం తక్కువ క్వింటాళ్లు సరఫరా చేస్తున్నారని, ఇలాగైతే ప్రజలకు ఎలా పంపిణీ చేసేదని వాపోయారు. ప్రతినెలా రేషన్ బియ్యంలో స్టాకు తక్కువగా వస్తున్నాయని, ప్రతి బస్తా మీద నాలుగు నుంచి ఐదు కేజీలకు పైగా తక్కువగా వస్తున్నాయన్నారు. రేషన్‌షాపులకు తగినంతగా బియ్యం సరఫరా చేసి డీలర్ల సమస్యను పరిష్కారించాలని తహసీల్దార్‌ను కోరారు. ఇందులో టీడీపీ మండల కన్వీనర్ పోతుకుంట లక్ష్మన్న, ప్రధాన కార్యదర్శి విజయసారథి, రాఘవరెడ్డి, నేలకోట రామ్మోహన్‌రెడ్డి, నారాయణస్వామి, చెలిమి నాగానంద, రామకృష్ణ, బాలప్ప, చెన్నప్ప, రామాంజినేయులు, నరసింహులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ: తమ సమస్యలు పరిష్కరించకుంటే రేషన్‌ను పంపిణీ చేయలేమని మండలంలోని రేషన్ డీలర్లు వాపోయారు. ఈ మేరకు టీడీపీ మండల క్లస్టర్ ఇన్‌చార్జి తుమ్మల మనోహర్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో సీఎస్ డీటీ మునిస్వామికి మంగళవారం వినతిపత్రం ఇచ్చిన వారు మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వంలో రేషన్ బియ్యం బఫరింగ్‌ను అధికారులు జీరో చేయకపోవడంతో రేషన్ బియ్యం తక్కువగా వస్తున్నాయన్నారు. బఫర్‌ను జీరో చేయాలని, స్టాక్ పాయింట్‌లో సరిగా తూకాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎంపీపీ ఎన్నికకు భారీ భద్రత


ఎంపీడీఓ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ

గాండ్లపెంట, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నికలను గురువారం నిర్వహిస్తుండటంతో గాండ్లపెంటలో భారీ భద్రత ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ శివనారాయణస్వామి తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించిన ఆయన మాట్లాడారు. మంగళవారం ఉదయం గురువారం సాయంత్రం వరకు గాండ్లపెంటలో 30ఏ యాక్టు, 144 సెక్షన్ అమల్లో ఉంటాయన్నారు. ప్రజలు గుంపులుగా ఉండకూడదన్నారు. అలాగే ఎన్నిక రోజున పోలింగ్ కేంద్రం వద్ద సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిఘా ఉంటుందన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట సీఐ నాగేంద్ర, ఎస్ఐ వలీబాషా ఉన్నారు.

- సమస్యాత్మక గ్రామాల్లో కార్డన్‌సర్చ్

ఎంపీపీ ఎన్నిక నేపథ్యంలో మండలంలోని గాండ్లపెంట, గజ్జలవారిపల్లి గ్రామాల్లో సీఐ నాగేంద్ర మంగళవారం కార్డన్ సర్చ్ నిర్వహించారు. స్థానిక ఎస్సీ కాలనీలో అనుమానిత ఇళ్లు, ఎంపీడీఓ కార్యాయం చుట్టు, పలుచోట్ల సోదాలు చేశారు. అలాగే ఫ్యాక్షన్‌కు నిలయమైన గజ్జలవారిపల్లి గ్రామంలో తనిఖీలు చేపట్టారు. కార్యక్రమంలో తలుపుల, ఎన్పీకుంట, తనకల్లు ఎస్ఐలు నరసింహుడు, వలీబాషా, గోపి, హెడ్‌కానిస్టేబుల్ రామమోహన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

చూపు, వినికిడి పింఛన్లపై రీఅసెస్‌మెంట్

నంబులపూలకుంట, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మండలంలో చూపు, వినికిడి పింఛన్లు పొందుతున్న లబ్ధిదారులు రీఅసెస్‌మెంట్‌కు హాజరుకావాలని ఎంపీడీఓ అంజనప్ప మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలో చూపు సమస్య వారు 64 మంది ఉన్నారని, వీరందరూ కదిరి ఏరియా ఆసుపత్రిలో గురువారం హాజరుకావాలని అన్నారు. అలాగే వినికిడి పింఛన్‌దారులు వందమంది ఉన్నారని, వీరందరూ శుక్రవారం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో హాజరుకావాలని అన్నారు. వీరు ఆధార్, సదరన్ సర్టిఫికెట్లుతో వచ్చి.. పరీక్షించుకోవాలన్నారు.

రైతు శరత్‌కుమార్ రెడ్డికి ఉగాది పురస్కారం


పురస్కారం అందుకుంటున్న శరత్‌కుమార్ రెడ్డి

కదిరి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయంలో రాణించిన రైతులకు ఉగాది పురస్కారాలను జిల్లా కేంద్రంలో మంగళవారం అందజేశారు. అందులో భాగంగా కదిరికి చెందిన బీజేపీ కిసాన్ మోర్చా ఆర్గానిక్ రాష్ట్ర కన్వీనర్ శరత్‌కుమార్‌రెడ్డికి ఆ పురష్కారం అందించారు. కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత వెంకటేశ్వర రావు, ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారటీ చైర్మన్ సావల దేవాదత్, మాజీ మంత్రి నిట్టం రఘురామ్, వ్యవసాయ శిక్షణ నిపుణులు బూసంపల్లి నాగరాజు పాల్గొన్నారు.

దిన, వారపు సంత వేలం

ధర్మవరం, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలోని దిన, వారపు సంత, మాంసం దుకాణాలను బహిరంగ వేలం వేశారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో దీన్ని నిర్వహించారు. దిన, వారపు సంత గత ఏడాది రూ. 60.50 లక్షలు పలుకగా.. ప్రస్తుతం ఆదినారాయణమ్మ రూ.60.60 లక్షలకు వేలం పాటలో దక్కించుకున్నారు. అదేవిధంగా దుకాణాలను గత ఏడాది రూ.1.15 లక్ష పలుకగా.. ప్రస్తుతం ఓలేటి మురళీకృష్ణ రూ.1.21 లక్షకు దక్కించుకున్నారు. దీంతో సంత నుంచి రూ.10 వేలు, మాంసం దుకాణాల నుంచి రూ.6వేలు అదనంగా ఆదాయం వచ్చిందని కమిషనర్ తెలిపారు. ఈ వేలం పాటలో ఆర్వో లక్ష్మీబాయి, ఆర్ఐ శివ పాల్గొన్నారు.

28న ఓడీసీ సంత వేలం

ఓబుళదేవరచెరువు, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ఓడీసీ వారపు సంత, లోడింగ్, అన్ లోడింగ్‌కు బహిరంగ వేలం పాటను స్థానిక పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి శ్రీకాంత్ తెలిపారు. వారపు సంతకు రూ.50 వేలు, లోడింగ్, అన్ లోడింగ్‌కు రూ.20 వేలు దరావత్తు చెల్లించి వేలంలో పాల్గొన్నాలన్నారు.

క్రైం న్యూస్..

రైలు ఢీకొని గుర్తు తెలియని వృద్ధుడి మృతి

కదిరిఅర్బన్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని పట్నం సమీపంలో రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మరణించాడు. రైల్వే ట్రాక్ పక్కన ఓ వృద్ధుడి మృతదేహం పడి ఉండటాన్ని మంగళవారం మధ్యాహ్నం గుర్తించిన స్థానికులు.. రైల్వే ఎస్ఐ రహీమ్ సమాచారం అందించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఆయన మాట్లాడుతూ.. మృతునికి సుమారు 60 సంవత్సరాలు ఉంటాయని, ప్రమాదవశాత్తూ జరిగిన ప్రమాదంలో ఇతను మరణించాడా.. లేక ఆత్మహత్య చేసుకున్నాడా.. అన్న వివరాలు తెలియాల్సి ఉందన్నారు. మృతదేహాన్ని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం

కదిరి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): స్థానిక పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు మురళీ మంగళవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పట్టణ సీఐ నారాయణరెడ్డి తెలిపిన వివరాల మేరకు..ఓడీసీ మండలానికి చెందిన కల్పనను మురళీ ప్రేమించాడు. మూడు నెలల కిందట పెళ్లి కూడా చేసుకున్నారు. పెళ్లి అయిన కొద్ది రోజులకే కల్పనను గ్రూప్ 1 కోచింగ్ కోసం హైదరాబాద్‌కు పంపించాడు. కోచింగ్ అనంతరం కల్పన నేరుగా తన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లిపోయింది. నెల అవుతున్నా కల్పన రాకపోవడంతో మురళీ పట్టణంలోని తన ఇంటిలో మంగళవారం ప్రమాదకర రసాయనిక మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు మురళీని వెంటనే కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు.

ద్విచక్రవాహనం చోరీ

ధర్మవరం, మార్చి 25(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జర్నలిస్టుల కాలనీలో నివాసముంటున్న రవికుమార్‌కు చెందిన ద్విచక్రవాహనం చోరీకి గురైంది. రవికుమార్ ప్రతి రోజులాగే సోమవారం రాత్రి తన ఇంటి ముందు తన వాహనాన్ని పార్కింగ్ చేశాడు. మంగళవారం ఉదయం చూడగా తన వాహనం కనిపించలేదు. గాలించినా ఫలితం లేకుండా పోయింది. టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

జూదరుల అరెస్టు

తనకల్లు, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్లిరెడ్డిపల్లి గ్రామం వద్ద జూదమాడుతున్న నలుగురిని పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారని ఎస్ఐ గోపీ తెలిపారు. వారి నుంచి 8,150 స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

ఇసుక వాహనాలు సీజ్

బత్తలపల్లి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని రామాపురం సమీపంలో చిత్రవతి నది నుంచి అక్రమంగా ఇసుక తరలించడానికి సిద్ధంగా ఉన్న ఒక ట్రాక్టర్, ఒక ఎక్స్‌కవేటర్‌ను మంగళవారం సీజ్ చేసినట్లు ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు. ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

నేడు ఎమ్మెల్యే ప్రజాఫిర్యాదుల స్వీకరణ

పుట్టపర్తిరూరల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో అధికారులు అందరూ పాల్గొంటారని, ఈ అవకాశాన్ని నియోజకవర్గంలోని కొత్తచెరువు, బుక్కపట్నం, పుట్టపర్తి మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమస్యలను త్వరిగ గతిన పరిష్కరించేందుకు ఆర్జీలతో పాటు ఆధార్, ఫోన్‌నెంబరు తప్పనిసరిగా జతచేయాలని సూచించారు.

ప్రభుత్వం ప్రతి రైతునూ ఆదుకుంటుంది

పంట నష్టపోయిన బాధితులకు పరిటాల శ్రీరామ్ భరోసా

తాడిమర్రి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మండలంలో శనివారం రాత్రి వీచిన ఈదురు గాలులకు నష్టపోయిన అరటి, దానిమ్మ, మొక్కజొన్న రైతులను తమ ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ భరోసా ఇచ్చారు. మండలంలోని దాడితోట, తురకవారిపల్లి, నాయనపల్లి గ్రామాల్లో పంట నష్టాన్ని ఆయన మంగళవారం పరిశీలించారు. నష్టపోయిన పంట నష్టంపై ఇప్పటికే రెవెన్యూ, హార్టీకల్చర్ అధికారులు అంచనా వేస్తున్నారన్నారు. ఏ రైతుకు అన్యాయం జరగకుండా నివేదికలను పంపాలని అధికారులను పరిటాల శ్రీరామ్ కోరారు. ఆయన వెంట ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, టీడీపీ మండల కన్వీనర్ కూచిరాము, నాయకులు గోనుగుంట్ల భూషణ్, సాయి, బీసీ సెల్ నాయకుడు శ్రీనివాసులు, కొడిదెల రాజశేఖర్, రమణ, హర్షవర్దన్ పాల్గొన్నారు.

- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేటు ఆస్పత్రిల్లో చికిత్స చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ముగ్గురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నిధులు మంజూరయ్యాయి. తాడిమర్రి గ్రామానికి చెందిన చింతమ్మకు రూ.2.82 లక్షలు, చిన్నచిగుళ్లరేవు గ్రామానికి చెందిన వీరారెడ్డికి రూ.45వేలు, పెద్దకోట్ల గ్రామానికి చెందిన మల్లేశుకు రూ.25వేలు మంజూరైంది. మొత్తం రూ.3.53 లక్షల విలువైన చెక్కులను పరిటాల శ్రీరామ్ బాధితులకు అందజేశారు.


దెబ్బతిన్న అరటి పంటను పరిశీలిస్తున్న పరిటాల శ్రీరామ్

12వ పీఆర్సీ కమిటీని నియమించాలి

పుట్టపర్తిటౌన్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ కోసం 12 పీఆర్సీ కమిటీ చైర్మన్‌ను నియమించాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి కోరారు. మంగళవారం పుట్టపర్తి విమానాశ్రమం వద్ద ఉన్న తాలూకా సంఘం కార్యాలయంలో ఉద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అనంతరం భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలను దశలవారీగా పరిష్కరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యోగులకు బకాయిల నిమిత్తం రూ.6,200 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తాలూకా అధ్యక్షుడు లక్ష్మీనారాయణరెడ్డి, సభ్యులు చంద్రనాయక్, నాగసురేష్, చంద్రకళ, రమణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, మోహన్‌కుమార్, నీరంజన్‌రెడ్డి, లక్ష్మయ్య, కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రాభవం కోల్పోయిన లక్ష్మీదేవి ఆలయం

శ్రీకృష్ణదేవరాయల కాలంలో నిర్మాణం

గర్భగుడిలో గుప్తనిధుల కోసం తవ్వకాలు

శివలింగాన్ని ఎత్తుకెళ్లిన వైనం

పునరుద్ధరించాలంటున్న భక్తులు



లక్ష్మీదేవి ఆలయం



కొలువుదీరిన అమ్మవారు


పరిగి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం లోని గొరవనహళ్లి గ్రామానికి కిలోమీటరు దూరంలో ఉన్న లక్ష్మీదేవి ఆలయం శిథిలావస్థకు చేరుకుంది. 1537 సంవత్సరంలో శ్రీకృష్ణదేవరాయలు ఆలయాన్ని నిర్మించి 1538 సంవత్సరంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో అతిపెద్ద ఆలయంగా పేరుంది. కర్ణాటక, ఆంధ్రలోని మారుమూల ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకునేవారు. కొన్ని సంవత్సరాల క్రితం గుప్తనిధుల కోసం ఆలయంలోని గర్భగుడిలో తవ్వకాలు చేశారు. అక్కడే శివాలయంలోని విగ్రహాన్ని తీసుకెళ్లారు. ఆలయాన్ని గుప్తనిధుల కోసం ధ్వంసం చేయడంతో ఆలయం ప్రాభవం కోల్పోయింది. అప్పటి నుంచి పూజలు, నిత్య కైంకర్యాలు కరువయ్యాయి. ఆలయం చుట్టూ ముళ్లపొదలు ఏర్పడ్డాయి. భక్తుల రాక తగ్గిపోయింది. ఎండోన్‌మెంట్ అధికారులు దేవాలయాన్ని సందర్శించి ఆలయాన్ని పునరుద్ధరించి మునుపటి వైభవాన్ని తీసుకురావాలని భక్తులు కోరుతున్నారు.

ఆలయం చుట్టూ ముళ్లపొదలే



మా పెద్దలు ఇదే ఆలయంలో అర్చకత్వం చేశారు. ప్రస్తుతం నేను ఈ ఆలయంలో అర్చకుడిగా ఉన్నాను. ఆలయంచుట్టూ ముళ్లపొదలు ఉన్నాయి. నీరు, కరెంటు సమస్య ఎక్కువగా ఉంది. ఆలయానికి వచ్చేందుకు దారులు కూడా మూతపడ్డాయి. దీంతో భక్తులు రాలేకపోతున్నారు. వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలి.

-బసవరాజు, పూజారి



ఆలయ రాతిపై చెక్కిన శాసనం

గతంలో వైభవంగా వేడుకలు



దాదాపు 50ఏళ్ల నుంచి గొరవనహళ్లిలో నివాసముంటున్నాను. లక్ష్మీదేవి అమ్మవారికి అంగరంగ వైభవంగా పూజలు జరిగేవి. కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దర్శనం చేసుకునేవారు. ప్రస్తుతం ఆలయం దెబ్బతినడంతో ఎవరూ రావడం లేదన్నారు. చర్యలు తీసుకుని పూర్వవైభవం వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

-సాకమ్మ, భక్తురాలు

ఈదురుగాలికి నేలకొరిగిన అరటి



గోరంట్ల, మార్చి25(ఆంధ్రజ్యోతి): మండలంలోని బూదిలి గ్రామంలో టీడీపీ నాయకుడు బ్రహ్మచారి సాగుచేసిన మూడు ఎకరాల అరటితోట సోమవారం రాత్రి వీచిన ఈదురగాలులకు నేలకొరింగింది. ఆరు ఎకరాల్లో అరటి పంట సాగుచేయడానికి రూ. ఆరులక్షలు ఖర్చు చేశాడు. పదిరోజుల్లో అరటి గెలులు కొయ్యాల్సి ఉంది. పంట కోతకు వచ్చిన సమయంలో ఈదురుగాలులు విపరీతంగా రావడంతో మూడు ఎకరాల్లో అరటి తోట నెలకొరిగింది. దాదాపు రూ. 2.50లక్షలు ఆస్తినష్టం జరిగిందని రైతు తెలిపారు. అరటితోటను సచివాలయ సిబ్బంది చంద్రనాయక్, పవన్‌కుమార్ పరిశీలించి అధికారులకు నివేదికలు సమర్పించారు.

స్టాక్ పాయింట్ వద్ద డీలర్ల ఆందోళన



బియ్యం గోడౌన్ వద్ద ఆందోళన చేస్తున్న రేషన్ డీలర్లు

గోరంట్ల, మార్చి25(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పౌరసరఫరాలశాఖ గోడౌన్ వద్ద బియ్యం అలాట్‌మెంట్ తక్కువగా వేశారంటూ రేషన్ డీలర్లు మంగళవారం ఆందోళన చేశారు. తక్కువగా బియ్యం వేస్తే ప్రజలకు ఎలా పంపిణీ చేయాలని డీలర్లు వాపోయారు. ఈవిషయంపై తహసీల్దార్ మారుతిని వివరణ కోరగా డీలర్లు ప్రతినెల బఫర్ తగ్గించాల్సి ఉందని, పెంచకూడదన్నారు. బఫర్‌లేకున్నా, అలార్టుమెంట్‌లో తేడాలంటే పరిశీలించి చర్యలుచేపడతామన్నారు.

రేపు బస్టాండు, వారపుసంత వేలంపాట

లేపాక్షి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): లేపాక్షి బస్టాండు వారపుసంత వేలంపాట ఈనెల 27న గురువారం ఉదయం 11గంటలకు స్థానిక పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి సాయిప్రసాద్ తెలిపారు. బస్టాండు వేలంపాటలో పాల్గొనదలచినవారు రూ.2లక్షలు, వారపుసంతలో పాల్గొనదలచినవారు రూ.30వేల ధరావత్తు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వేలంపాట దక్కించుకున్నవారు వేలంపాటలో 50శాతం వెంటనే చెల్లించాలన్నారు. మిగతా బ్యాలెన్స్ 24గంటల్లో పంచాయతీకి చెల్లించాలని పేర్కొన్నారు. వేలం దక్కించుకున్నవారు ఏప్రిల్ 1 నుంచి 2026 మార్చి 31 వరకు వసూలు చేసుకోవచ్చన్నారు.

సోమందేపల్లి(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం పంచాయతీ వేలాలు నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి రామాంజినేయులు తెలిపారు. సర్పంచ్ గంగాదేవి, నరసింహులు ఆధ్వర్యంలో వేలంపాటలు ఉంటాయన్నారు. వారపుసంత, బస్టాండు, షాపింగ్ కాంప్లెక్స్ వేలాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తికలిగినవారు వారపుసంతకు రూ.5లక్షలు, బస్టాండు రూ.50వేలు, ఒక్కోగదికి రూ.10వేలు చొప్పున డిపాజిట్ చెల్లించాలన్నారు.

ఇసుక వాహనాలు సీజ్

బత్తలపల్లి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని రామాపురం సమీపంలో చిత్రవతి నది నుంచి అక్రమంగా ఇసుక తరలించడానికి సిద్ధంగా ఉన్న ఒక ట్రాక్టర్, ఎక్స్‌కవేటర్‌ను మంగళవారం సీజ్ చేసినట్లు ఎస్‌ఐ సోమశేఖర్ తెలిపారు. ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

పోక్సో కేసు విచారణ

గోరంట్ల, మార్చి25(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఓ పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీపతిపై నమోదైన పోక్సో కేసుకు సంబంధించి పెనుకొండ డీఎస్పీ వెంకటేశ్వర్లు, మడకశిర ట్రైనీ డీఎస్పీ ఉదయపావని మంగళవారం క్షేత్రస్థాయిలో విచారణ జరిపారు. పాఠశాలలో పది చదువుతున్న బాలిక పట్ల ప్రిన్సిపాల్ అసభ్యంగా ప్రవర్తించాడని ఆమె తండ్రి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో సోమవారం రాత్రి గోరంట్ల పోలీసులు ఎస్సీఎస్టీ, పోక్సో కేసు నమోదు చేశారు. వెంటనే పోలీసులు ప్రిన్సిపాల్‌ని అదుపులోకి తీసుకుని పెనుకొండ డీఎస్పీ కార్యాలయానికి తరలించి విచారణ జరిపారు. పరిశీలన నిమిత్తం డీఎస్పీలు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులను, విద్యార్థులను ప్రత్యేక గదిలో విచారించి సీసీ ఫుటేజీలను పరిశీలించారు.

ఉపాధి పనులు కల్పించండి: ఎంపీడీఓ

రొళ్ల, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఉపాధి పనులు కల్పించాలని ఎంపీడీఓ రామారావు ఆదేశించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీఓ రామారావు అధ్యక్షతన ఉపాధి సిబ్బందితో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఏప్రిల్ 1వ తేదీ నుంచి ప్రతి ఒక్క జాబ్‌కార్డుకు కొత్తగా వంద రోజులు పనులు కల్పించడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామాల్లో ఈ విషయమై దండోరా వేయించి కూలీలకు, మేట్స్‌కు అవగాహన కల్పించాలన్నారు. అన్ని గ్రామాల్లో భూగర్భ జలాలు పెంపొందించేందుకు ఫాంపాండ్స్ బౌండ్రీట్రంచ్, వాటర్ హార్వెస్టింగ్ కాటిల్‌పాండ్, జాబ్‌కార్డు ఉన్న కుటుంబానికి వంద రోజుల పనులు కల్పించాలని ఆదేశించారు. సమావేశంలో ఏపీఓ ఓబుళప్ప, టెక్నికల్ అసిస్టెంట్లు మారేగౌడ్, శ్వేత, సుందర్‌రాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు మూర్తి, ఉదయకుమార్, కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించడంపై శిక్షణ

మడకశిర టౌన్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): చిన్నారులకు ఎటువంటి పౌష్టికాహారాన్ని అందించాలన్న విషయంపై సీడీపీఓ మంగళవారం అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. పోషణ బీ.. పడాయి బీలో భాగంగా 0-3, 3-6 సంవత్సరాల చిన్నారులకు ఎలాంటి ఆహారం అందించాలి విషయాలను వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సిబ్బందికి శిక్షణ ఇస్తున్న నాగమల్లేశ్వరి

ఎల్‌జీ హావనూర్ ఆదర్శప్రాయుడు



మాట్లాడుతున్న సంజీకుమార్‌స్వామీజీ

పావగడ, మార్చి 25(ఆంధ్రజ్యోతి): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎల్‌జి హావనూర్ అని వాల్మీకి పీఠాధిపతి సంజీకుమార్‌స్వామీజీ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని వాల్మీకి దేవాలయంలో శతజయంతిలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎల్‌జి హవనూర్ పేదల అభివృద్ధి కోసం పరితపించారన్నారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం జిల్లా యువ అధ్యక్షుడు పాలేగారా లోకేశ్, వాల్మీకి నాయకులు ఓంకార్ నాయక్, అంబిక లక్ష్మీనారాయణ, మణి, నాగరాజు, శివ, శ్రీధర్‌నాయక్, మంజు తదితరులు హాజరయ్యారు.

ఇంట్లో మూడు తులాల బంగారం చోరీ

మడకశిరటౌన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శివాపురం 8వ వార్డులో సోమవారం రాత్రి మహేష్ ఇంటిలో దొంగలు చోరీ చేశారు. ఇంటిలో ఎవరూ లేని సమయంలో దొంగలు ఇంటిలోకి చొరబడి మూడు తులాల బంగారును అపహరించారు. ఏఎస్ఐ ముత్యాలు మంగళవారం ఉదయం ఇంటిని పరిశీలించి బాధితుల నుంచి వివరాలు సేకరించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఈకేవైసీ చేయించుకోవాలి

మడకశిర రూరల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): రేషన్ కార్డుల లబ్ధిదారులు తప్పనిసరిగా ఈనెల 29లోగా ఈకేవైసీ చేయించుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీనారాయణ సూచించారు. మండలంలో 60 ఎఫ్‌పీ షాపుల పరిధిలో 25335 కార్డులు ఉన్నాయన్నారు. అందులో 76714 మందికిగాను ఇప్పటి వరకు 69320 మంది ఈ కేవైసీ చేయించరని, ఇంకా 7394 మంది మిగిలి ఉన్నారని, వారు వెంటనే చేయించుకోవాలని సూచించారు.

గృహ నిర్మాణానికి 16,169 దరఖాస్తులు

మడకశిర రూరల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందించే ఇంటి కోసం నియోజకవర్గం వ్యాప్తంగా ఇప్పటివరకు 16,169 దరఖాస్తులు వచ్చినట్లు హౌసింగ్ ఏఈ నాగభూషణం తెలిపారు. మడకశిర అర్బన్ నుంచి 1223, మడకశిర రూరల్ 3459, గుడిబండ 3397, అగళి 2583 , రోళ్ల 2180, అమరాపురం నుంచి 3527 దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా వచ్చినట్లు వెల్లడించారు.

మడకశిర సీఐగా నాగేష్‌బాబు బాధ్యతల స్వీకరణ




మడకశిరటౌన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): మడకశిర అర్బన్ సీఐగా మంగళవారం నాగేష్‌బాబు బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు సీఐడీలో సీఐగా విధులు నిర్వహిస్తూ మడకశిర సీఐగా బదిలీపై వచ్చారు.

న్యూస్ బాక్స్

'జలజీవన్'తో ప్రతి ఇంటికీ కొళాయి

మనోనాయక్, డీఈఈ, ఆర్‌డబ్ల్యూఎస్

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ



మడకశిర, మార్చి, 25 (ఆంధ్రజ్యోతి): జలజీవన్ పథకం ద్వారా గ్రామాల్లోని ప్రతి ఇంటికి నీటి కొళాయి ఏర్పాటు చేసి తాగునీటిని అందిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ మనోనాయక్ తెలిపారు.

ప్రశ్న: ఎన్ని గ్రామాలలో జలజీవన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి నీటి కొళాయి ఏర్పాటు చేసి తాగునీటిని అందిస్తారు?

జవాబు : మడకశిర నియోజకవర్గంలో జలజీవన్ పథకం ద్వారా 81 గ్రామాలలో ప్రతి ఇంటికి నీటి కొళాయి ఏర్పాటు చేసి తాగునీటి అందిస్తాం. గ్రామంలో తాగునీటి ఎద్దడి నెలకున్న గ్రామాల్లో కొత్తగా బోర్లు తవ్వించి తాగునీటిని అందించి నీటి సమస్యను పరిష్కరిస్తున్నాం.

ప్రశ్న: పనులు ప్రారంభమయ్యాయా?

జవాబు: రూ.19కోట్లతో 81 గ్రామాల్లో పనులు చేపట్టేందుకు టెండర్లు పిలవడం జరుగుతోంది. అందులో 45 గ్రామాల్లో ఓహెచ్ఎస్ఆర్‌ల నిర్మాణం చేపడతాం. మిగతా గ్రామాల్లో పైపులైన్లు తదితర పనులు జరుగుతాయి.

ప్రశ్న: నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపడుతున్నారా?

జవావు: తాగునీటి ఎద్దడి నెలకున్న గ్రామాల్లో కొత్తగా బోర్లు తవ్వించా. తాగునీటి సమస్యను పరిష్కరిస్తున్నాం.

ప్రశ్న: నియోజకవర్గంలో ఎన్ని గ్రామాల్లో కొత్తగా బోర్లు తవ్వించారు?

జవాబు: నియోజకవర్గంలో ఇప్పటి వరకు 126 బోర్లు తవ్వించాం. అందులో 7 బోర్లలో నీరు పడలేదు. మిగిలిన 119 బోర్లలో నీరు పుష్కలంగా పడ్డాయి. అందులో 50 బోర్లకు మోటార్లు పంపు అమర్చి గ్రామాలో నీటిని అందిస్తున్నాం.

దేమకేతేపల్లి చెరువుకు కృష్ణాజలాలు



హర్షం వ్యక్తం చేస్తున్నరైతులు

చిలమత్తూరు, మార్చి 25(ఆంధ్రజ్యోతి): నీరులేక ఎండిపోయిన చెరువులోకి కృష్ణా జలాలు తరలిరావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. మడకశిర బ్రాంచ్ కెనాల్ నుంచి కృష్ణా జలాలు మంగళవారం దేమకేతేపల్లి చెరువుకి చేరుకున్నాయి. దీంతో ఆ గ్రామ రైతులు, టీడీపీ నాయకులు ఆనందం వ్యక్తం చేస్తూ గంగ పూజ చేశారు. వేసవి కాలం కావడం, చెరువు ఎండిపోయిన తరుణంలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాలతో హంద్రీనీవా ద్వారా జలాలను వదిలారు. దీంతో చెరువుకి పెద్ద ఎత్తున నీరు వచ్చి చేరుతోంది. ఈ చెరువు నీటి ఆధారంగా 200 ఎకరాల వరకు పంటసాగు అవుతుంది. తాగునీటి సమస్య కూడా తీరుతుందని గ్రామస్థులు అన్నారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు వేణుగోపాల్, శ్రీనివాసరెడ్డి, శంకర్, రమేష్, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

సమస్యపై నివేదిక ఇవ్వండి

మునిమడుగువాసి వినతికి స్పందించిన మంత్రి లోకేశ్

పెనుకొండ రూరల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): వన్నూరప్ప కొట్టాలు, మోటువారిపల్లి నుంచి కొత్తచెరువుకు లింకురోడ్డు సౌకర్యం కల్పించాలన్న వినతిపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. వెంటనే అందుకు సంబంధించిన నివేదికను పంపాలని మంగళవారం మునిమడుగు గ్రామ పంచాయతీకి పీజీఆర్ఎస్ లాగిన్‌లో ఆదేశం అందింది. మోటువారి పల్లి, వన్నూరప్పకొట్టాల విద్యార్థులు చదువుకునేందుకు దారి సౌకర్యంలేక, రెండు గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి వెళ్లాలంటే ఇబ్బందులు ఇబ్బందిపడుతున్నారు. ఈ నేపథ్యంలో మోటువారి పల్లి నుంచి కొత్తచెరువుకు లింకురోడ్డు సౌకర్యం కల్పించాలని వన్నూరప్ప కొట్టాలకు చెందిన రమేషనాయుడు మంత్రి నారాలోకేశ్ కదిరి పర్యటనకు వచ్చిన సమయంలో వినతిపత్రం అందజేశారు. స్పందించిన మంత్రి వెంటనే సమస్యకు సంబంధించిన నివేదికను పంపాలని ఆదేశించారు. ఈ విషయమై మునిమడుగు సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ విశ్వనాథరెడ్డిను వివరణ కోరగా మోటువారిపల్లి-కొత్తచెరువు రోడ్డుకు లింకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఇచ్చిన పిటీషన్‌పై నివేదికను తయారుచేసి అధికారులకు నిపంపడం జరుగుతుందన్నారు.

మహిళ ఆత్మహత్య

పెనుకొండ రూరల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని కురుబవాండ్లపల్లి గ్రామంలో మంగళవారం కడుపునొప్పి తాళలేక విషద్రావకం తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు కియ ఇండస్ట్రియల్ ఎస్ఐ రాజేష్ తెలిపారు. గంగరత్నమ్మ(44) కూలీ పనులు, భర్త రామాంజి ఆటో నడుపుకుని జీవనం సాగించేవారు. నాలుగేళ్లుగా గంగరత్నమ్మ కడుపునొప్పితో బాధపడుతుండేది. పలు ఆసుపత్రులు తిరిగినా నయం కాకపోవడంతో మంగళవారం ఉదయం కడుపునొప్పి అధికం కావడంతో మనస్థాపానికి గురైంది. జీవితంపై విరక్తిచెంది విషద్రావకం తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షల అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు బంధువులు తెలిపారు. కుమారుడు వేణు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ రాజేష్ తెలిపారు.

సొంత నిధులతో బోరు



బోరును ప్రారంభిస్తున్న ఉషశ్రీచరణ్

పెనుకొండ రూరల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని మావటూరు పంచాయతీ సుద్దబట్లపల్లిలో వైసీపీ కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి సొంత నిధులతో బోరువేయించారు. రూ.2.5లక్షలతో బోరు వేయించగా మంగళవారం వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ గంగపూజ చేసి నీటిని విడుదల చేశారు. అదేవిధంగా రొద్దం మండలంలోని చోళేమర్రి పంచాయతీ బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో వైసీపీ నాయకుడు రామిరెడ్డి తల్లి జయమ్మ మృతిచెందగా ఉషశ్రీచరణ్ ఆ కుటుంబాన్ని పరామర్శించారు.

నేడు కెంచమాంబదేవి మండల పూజ



ప్రత్యేక అలంకరణలో కెంచమాంబదేవి

అమరాపురం, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గౌడన కుంట గ్రామంలో వెలసిన కెంచమాంబదేవి మండల పూజను బుధవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది. ఈ సందర్భంగా ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు. ఉదయం 5.30 గంటల పూజలు ప్రారంభమవుతాయన్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు అమ్మవారి ఉత్సవమూర్తి ఊరేగింపు ఉంటుందన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరుకావాలని ఆలయ కమిటీ కోరింది. మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలుచేసి అలంకరణ చేశారు.

లైంగిక వేధింపులపై అప్రమత్తంగా ఉండండి

న్యాయవిజ్ఞాన సదస్సులో న్యాయాధికారి లలితాలక్ష్మి



మాట్లాడుతున్న న్యాయాధికారి

హిందూపురం, మార్చి 25(ఆంధ్రజ్యోతి): లైంగిక వేధింపులపట్ల బాలికలు, మహిళలు అప్రమత్తంగా ఉండాలని హిందూపురం అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి లలితాలక్ష్మి సూచించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యాలయాల్లో లైంగిక వేధింపులు ఎదుర్కొంటుంటే పోలీసులు, కోర్టుదృష్టికి తీసుకురావాలన్నారు. బాల్య వివాహాలు చేయడంవల్ల కలిగే అనర్థాలను ప్రజలకు తెలియజెప్పాలన్నారు. ఆడపిల్లల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలకు ఉన్న హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. మహిళలు చదువులో రాణిస్తే సమాజానికి, కుటుంబానికి దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ రమేష్, కమిషనర్ సంపం శ్రీనివాసులు, మున్సిపల్ ఏఓ శోభన్‌రెడ్డి, న్యాయవాదులు రవి, మురళి, ఉదయ్, ఈశ్వరప్ప, అనీల్‌కుమార్ పాల్గొన్నారు.

భూముల రీసర్వేపై అవగాహన

అగళి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని మధుడి గ్రామంలో మంగళవారం భూముల రీసర్వేపై అవగాహనసదస్సు నిర్వహించారు. సదస్సుకు తహసీల్దార్ సుబ్బారావు, ఆర్ఐ చంద్రశేఖర్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రీసర్వేలో రైతులకు సంబంధించిన భూములు ఎక్కడెక్కడ ఉన్నాయి..? హద్దులు సరిగా ఉన్నాయాలేదా..? తదితర విషయాల్లో రీసర్వే చేస్తున్నట్లు వివరించారు. రీసర్వే పూర్తయిన తరువాత రైతులకు సంబంధించిన హద్దులు చూపడంతోపాటు ఆ భూముల్లో రాళ్లపాతి ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ చంద్రశేఖర్‌రావు, మండల సర్వేయర్ మారుతి, వీఆర్ఓ చంద్రమౌళి, సర్పంచ్ శివకుమార్, విలేజ్ సర్వేయర్లు రంగరాజు, జీవన్, లిఖిత్‌కుమార్, బీసీ సెల్ అధ్యక్షులు తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

'ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి'



ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ గాయత్రి

అగళి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ప్రజలు ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ గాయత్రి సూచించారు. అగళి మండలం మధుడి గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండాకాలం కావడంతో పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉదయం 10 గంటలలోపు బయటి కార్యక్రమాలను ముగించాలన్నారు. ప్రతిఒక్కరూ అప్పుడప్పుడు వైద్యపరీక్షలు చేయించుకుంటూ ఉండాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు నరసారెడ్డి, జయమ్మ, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్‌రాజు, ఎఎన్ఎం మమత, ఆశ, లక్ష్మి, సర్వజన్మ తదితరులు పాల్గొన్నారు.